RNI : APTEL 2013/54721

https://prajapratibha.com

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక




అన్ని మదర్సాలలో 'వందేమాతరం' తప్పనిసరి

2 లో..

సంపుటి: 13 | సంచిక: 254 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 13

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | శుక్రవారం, మే 22, 2026

# కార్మికులకు ఆవిర్భావ కానుక

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త - కనీస వేతనాలు పెంపు అమలుకు నిర్ణయం

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,మే21(ప్రజా ప్రతిభ):
కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు,జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకట స్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకట స్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు మిగతా 2లో..



దార్శనికుడు, ఆధునిక భారత రూపశిల్పి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించిన సీఎం రేవంత్




## లోన్ రికవరీ ఆగడాలకు కళ్లెం

- కొత్త నిబంధనలు ప్రతిపాదించిన ఆర్‌బిఐ
- కస్టమర్లను వేధించే చర్యలపై కఠిన ఆంక్షలు

న్యూఢిల్లీ,మే21(ప్రజా ప్రతిభ):
రుణాలు తిరిగి చెల్లించని సందర్భంలో వాటిని వసూలు చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది. వ్యక్తిగత, కారు, మిగతా 2లో..



## సీఎం విజయ్ కేబినెట్ సంపూర్ణం

- కొత్తగా 23మందికి చోటు
- ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

చెన్నై,మే21(ప్రజా ప్రతిభ):
తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు మిగతా 2లో..



## పర్యాటక రంగానికి డిజిటల్ బూస్ట్

- ఇన్‌ఫ్లుయన్సర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి
- డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి
- త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం
- ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు
- 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,మే21(ప్రజా ప్రతిభ):
'పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన మిగతా 2లో..

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు

కాళేశ్వరం,మే21(ప్రజా ప్రతిభ):
సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున మిగతా 2లో..






- 10 నుంచి 15 శాతం మేర ధరలు పెరిగే అవకాశం
- తయారీ వ్యయాల పెరుగుదలతో ప్రభుత్వానికి కంపెనీల విజ్ఞప్తి
- రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చే లక్ష్యం

## తెలంగాణలో మద్యం ధరల పెంపు


- జూన్ 2 తర్వాత అధికారిక ప్రకటన!

హైదరాబాద్, మే 21 (ప్రజా ప్రతిభ):
తెలంగాణలో మద్యం ప్రియులకు త్వరలోనే ధరల షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అన్ని రకాల మద్యం, బీర్ల ధరలను పెంచేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 అనంతరం ధరల పెంపుపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశమున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

మద్యం తయారీ సంస్థలు గత కొంతకాలంగా ధరల సవరణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ముడి పదార్థాల ధరలు పెరగడం, గాజు సీసాల తయారీ ఖర్చులు అధికమవడం, కమర్షియల్ గ్యాస్ ధరల పెరుగుదల వంటి కారణాలతో ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరిగినట్లు సంస్థలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో సీసాల తయారీ వ్యయం 15 నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలో మద్యం ధరల పెంపుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం గతంలో త్రిసభ్య కమిటీని నియమించింది. రాష్ట్రంలోని ప్రస్తుత మిగతా 2లో..

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం



- రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా
- ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సీఎం గారు
- 23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,మే21(ప్రజా ప్రతిభ):
పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మిగతా 2లో..

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి




- విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి
- 8వ తరగతి నుండే నీట్, ఎంసెట్ తర్ఫీదు
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు
- ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్‌లకు హెచ్చరిక
- పూలే గురుకుల పాఠశాలల ఫలితాలపై సమీక్షలో మంత్రి పొన్నం

హైదరాబాద్,మే21(ప్రజా ప్రతిభ):
మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడి యట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మిగతా 2లో..

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

- గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,మే21(ప్రజా ప్రతిభ):
తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ మిగతా 2లో..



## మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు లైన్ క్లియర్..?

న్యూఢిల్లీ,మే21(ప్రజా ప్రతిభ):
తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్‌భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో మిగతా 2లో..



- రూ.5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం
- మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ
- రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని



తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అదదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు. టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టిగా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి, డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు.

అధ్యాపకులంతా ఎంజేపీకి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు.

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవ త్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. ఎంజేపీలో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

# పర్యాటక రంగానికి డిజిటల్ బూస్ట్

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎలాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్తూతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్ధేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు' అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు.

తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరఫున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన మెటా ఖాతా, అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, హస్తకళలు, చేనేత, కలంకారీ కళా వైభవాన్ని ప్రతిబింబించే 'టైమ్‌లెస్ తెలంగాణ' వీడియోను ప్రదర్శించారు.

కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, ఎండీ గౌతమి, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మదర్సాలలో 'వందేమాతరం' తప్పనిసరి

## బెంగాల్ ప్రభుత్వం ఉత్తర్వులు

- మరో సంచలన నిర్ణయం తీసుకున్న సువేందు అధికారి ప్రభుత్వం
- ప్రభుత్వ సాయం పొందే అన్ని మదర్సాలలో వందేమాతరం ఆలపించాలంటూ ఉత్తర్వులు
- తక్షణమే అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు
- అన్ని విద్యా సంస్థల్లో ఒకే రకమైన ప్రార్థనా విధానాన్ని అమలు చేసే దిశగా బెంగాల్ ప్రభుత్వం




**కోల్‌కతా, మే 21 (ప్రజా ప్రతిభ):**
పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకొస్తూ... రాష్ట్రంలోని అన్ని మదర్సాలలో 'వందేమాతరం' గీతాన్ని ఆలపించడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర మదర్సా విద్యా డైరెక్టరేట్ విడుదల చేసిన ఈ కొత్త నిబంధనల ప్రకారం.. ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందే, అలాగే గుర్తింపు పొందిన అన్ని రకాల మదర్సాలు, ఎంఎస్‌కే, ఎస్ఎస్‌కే సంస్థలలో రోజువారీ తరగతులు ప్రారంభమయ్యే ముందు నిర్వహించే ప్రార్థనా సమావేశాల్లో ఈ జాతీయ గీతాన్ని తప్పనిసరిగా ఆలపించాల్సి ఉంటుంది. గతంలో అమలులో ఉన్న అన్ని పాత పద్ధతులను, ఉత్తర్వులను రద్దు చేస్తూ ఈ ఏకరీతి విధానాన్ని తక్షణమే అమలులోకి తీసుకువచ్చారు.

రాష్ట్ర మైనారిటీ వ్యవహారాలు, మదర్సా విద్యాశాఖ మంత్రి ఖుదీరామ్ టుడు ఈ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థించారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో సంతాలి భాషలో బోధన జరుగుతోందని, అక్కడ కూడా "వందేమాతరం" గీతాన్ని విజయవంతంగా ఆలపిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. కాబట్టి మదర్సాలలో దీనిని అమలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని, ఇది కేవలం జాతీయవాదం, విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించేందుకు ఉద్దేశించిన అంశమని స్పష్టం చేశారు.

ఇటీవలే మే 13న రాష్ట్ర విద్యాశాఖ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'వందేమాతరం' తప్పనిసరి చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ముఖ్యమంత్రి సువేందు అధికారి కూడా ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తన అధికారిక సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో దేశ వ్యాప్తంగా దీనిపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇప్పుడు పాఠశాలలతో పాటు మదర్సాలలోనూ ఈ నిబంధనను తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలలో ఒకే రకమైన ప్రార్థనా విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు లైన్ క్లియర్..?

మొదటిపేజీ తరువాయి..

పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసు కుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం, నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు.

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగు పరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటీఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# లోన్ రికవరీ ఆగడాలకు కళ్లెం

మొదటిపేజీ తరువాయి..

హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి. కస్టమర్‌లకు నోటీసులు ఇచ్చినా స్పందించని సందర్భాల్లోనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది.

ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ.. ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపి వేయకూడదని పేర్కొంది. ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది. లోన్ రికవరీ కోసం బ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నంబర్లను రికార్డ్ చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్ట్స్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది.

రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు/ఉద్యోగులు అసభ్య పదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని స్పష్టంచేసింది. కస్టమర్ల వ్యక్తిగత వివరాలు, ఆడియో/ వీడియో రికార్డులను సోషల్‌మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

# సీఎం విజయ్ కేబినెట్ సంపూర్ణం

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది.

తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

# కార్మికులకు ఆవిర్భావ కానుక

మొదటిపేజీ తరువాయి..

చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు




ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# తెలంగాణలో మద్యం ధరల పెంపు

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితులతో పాటు పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న ధరలను కూడా కమిటీ పరిశీలించినట్లు సమాచారం. కమిటీ నివేదికలో మద్యం ధరలను 25 నుంచి 30 శాతం వరకు పెంచే అవకాశం ఉందని సూచించినట్లు తెలుస్తోంది.

అయితే ఒకేసారి భారీగా ధరలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయంతో ప్రభుత్వం ప్రస్తుతం 10 నుంచి 15 శాతం మేరకే ధరలను పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ పెంపు అమల్లోకి వస్తే సాధారణ బ్రాండ్లతో పాటు ప్రీమియం బ్రాండ్ల ధరలు కూడా పెరగనున్నాయి.

మద్యం ధరల పెంపు ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరనుండగా, వినియోగదారులపై మాత్రం అదనపు భారం పడనుంది. దీనికి సంబంధించిన కసరత్తును ఆర్థిక, అబ్కారీ శాఖలు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్న అనంతరం అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

మొదటిపేజీ తరువాయి..

జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

మొదటిపేజీ తరువాయి..

రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు. ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు



ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలి సారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం.

# పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు!!

## ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 21 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి జిల్లాలో పోక్సో కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను కల్పిస్తూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన “భరోసా సెంటర్” మరియు ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎల్ ఎస్ చాహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహిళలకు భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హింస, వేధింపులు లైంగిక దాడులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ సహాయం, రక్షణ అందించేందుకు తెలంగాణ పోలీస్ విభాగ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ‘భరోసా కేంద్రాలు’ అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయన్నారు. బాధితులకు ఒకే చోట అన్ని రకాల సేవలను అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్లే అనేక వేధింపులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ, ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని మద్యం సేవనాన్ని తగ్గించాలని సూచించారు. హెల్త్ ఈజ్ వెల్త్” అని పేర్కొంటూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. పాత భవనాలను పునరుద్ధరించి వినియోగించడం కూడా మంచి అలవాటని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని తెలిపారు. నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసులు మరియు యువత జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ?భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒకే వాతావరణంలో వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్ మరియు పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. పోక్సో మరియు రేప్ కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను భరోసా కేంద్రాలు చేకూరుస్తున్నాయన్నారు. తెలంగాణ పోలీస్ మహిళా భద్రత విభాగం ఐజి చారు సిన్హా నేతృత్వంలో రాష్ట్రంలో మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత పోలీసు శాఖ కల్పిస్తుందని తెలిపారు. క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా మరియు యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు ఎస్పీ రాజేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, మీనా, డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్యకు రెండేళ్లు పూర్తి!

## హత్య చేసిన నిందితుల జాడలేదు

## ఈనెల 22 న ద్వితీయ వర్ధంతి

## హత్య కేసు పోలీసులకు సవాల్

## పోలీస్ అధికారుల బదిలీ!!

## హత్య కేసులో పురోగతి శూన్యం

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 21 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి జిల్లా పరిధిలోని చిన్నంబాయి మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో 2024 మే 22న ఇదే సమయం వేసవికాలంలో అర్ధరాత్రి ఇంటి ముందు నిద్రిస్తున్న చిన్నంబావి మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ కీ చెందిన బొడ్డు శ్రీధర్ రెడ్డి ని గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి నేటికీ రెండు సంవత్సరాలు గడిచిన కూడా హత్య చేసిన నిందితుల జాడ అడ్రస్ లేదు. హత్య కు సంబంధించిన సమస్య ఏదైనా దారుణంగా హత్య చేసిన నిందితులను అరెస్టు చేయడంలో వనపర్తి జిల్లా పోలీసులు ఘోరంగా విఫలమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికీ బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండు సంవత్సరాలు కాలం గడిచినా కూడా వనపర్తి జిల్లా ఎస్పీ బదిలీ తర్వాత వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇన్వెస్టిగేషన్ అధికారితో పాటు డీఎస్పీ స్థాయి అధికారులు చిన్నంబాయి పోలీస్ స్టేషన్ లో శాంతి భద్రతలు అరికట్టవలసిన ఎస్సై స్థాయి అధికారులు బదిలీలు అయినా కూడా బొడ్డు శ్రీధర్ రెడ్డి నీ హత్య చేసిన నిందితులు ఎక్కడ ఉన్నారని ఎందుకు పోలీసులు అరెస్ట్ చేయలేదని ప్రశ్నలు వస్తున్నాయి. శ్రీధర్ రెడ్డి హత్య అప్పట్లో రాజకీయ హత్యగా చిత్రీకరించి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు తెలంగాణ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు తో పాటు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు అనేక ముఖ్య నాయకులు శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయ కోణంలో ప్రచారం చేసినప్పటికీ ఆ పార్టీకి చెందిన నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నలు వస్తున్నాయి. శ్రీధర్ రెడ్డి హత్య విషయంలో ప్రస్తుతం రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్నంబాయి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాన పాత్ర ఉన్నట్లు ఆరోపించిన బిఆర్ఎస్ పార్టీ శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాక శ్రీధర్ రెడ్డి హత్య ఘటనలో ఆ గ్రామానికి చెందిన కొంతమంది పాత్ర ఉన్నప్పటికీ అసలు విషయం వదిలిపెట్టి నిందితులను అరెస్టు చేయకుండా బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయం చేసినట్లు ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి. బొడ్డు శ్రీధర్ రెడ్డి ఆ గ్రామంలో అక్రమ సంబంధాలు పెట్టుకొని అనేకమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అందుకే ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన అమాయకుడు అక్రమ సంబంధాల నేపథ్యంలో హత్య చేసిన కూడా పోలీసులు ఎందుకు విచారణ చేయలేదని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నలు వస్తున్నాయి. కేవలం చిన్నంబాయి మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది ముఖ్య నాయకుల తోపాటు ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు అనేకమంది ప్రముఖులను టార్గెట్ చేస్తూ రాజకీయం చేస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి. 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో జెండా ఎగరవేసింది. ఆ తర్వాత 2024లో ఈ హత్య జరిగింది. శ్రీధర్ రెడ్డి హత్య రాజకీయం రంగు పులుముకున్నది అప్పటికే పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు అప్పట్లో



ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ముఖ్య నాయకులను తప్పుడు కేసులు పెట్టి వేధిస్తూ దారుణంగా చంపిన చరిత్రను అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొల్లాపూర్ నియోజక వర్గం లోని పెద్దకొత్తపల్లి, కోడేరు పెంట్లవెల్లి, పానగల్, వీపనగండ్ల తదితర మండలాల్లో తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య ఏ విధంగా జరిగినా కూడా వనపర్తి జిల్లా పోలీసులు మౌనంగా ఉండడానికి గల కారణాలు చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముక్కు సూటిగా పనిచేసే అధికారిగా పేరు తెచ్చుకున్నాను. అలాంటి జిల్లా అప్పటి ఎస్పీ శ్రీధర్ రెడ్డి హత్య పైన సీరియస్ గా నిర్ణయం తీసుకుంటున్న సందర్భంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా ఎస్పీతో పాటు ఇన్వెస్టిగేషన్ అధికారిగా పనిచేస్తున్న వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ మరికొంతమంది సిఐలను వనపర్తి డిఎస్పీ స్థాయి అధికారులను చిన్నంబాయి ఎస్సైలను అకారణంగా బదిలీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొత్తగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ప్రస్తుత ఎస్పి సునీత రెడ్డి ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా ఎస్పీ సునీత రెడ్డిని కలిసినప్పటికీ కూడా ఫలితం శూన్యం. బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య చేసిన నిందితులను 15 రోజుల్లో అరెస్టు చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి దృష్టికి తెచ్చిన కూడా మాజీ మంత్రితో పాటు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య విషయంలో ఆచితూచి అడుగు ముందుకు వేస్తున్నట్లు ఆ పార్టీలోనే చర్చ కొనసాగుతుంది. అంతేకాక చిన్నంబాయి మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య కేసు విషయంలో వనపర్తి జిల్లా పోలీసులతోపాటు రాష్ట్ర స్థాయి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీస్ అధికారులకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రస్థాయిలో రహస్య సమావేశం జరిపినట్లు కూడా తెలుస్తుంది. అందుకే బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య కేసు నీరుగారిపోతున్నట్లు ప్రజల్లో బలంగా చర్చ కొనసాగుతుంది. శ్రీధర్ రెడ్డి హత్య ఏ కోణంలో జరిగిన నిందితులను అరెస్టు చేయడంలో పోలీసుల వైఫల్యం ఉందని చెప్పడంలో సందేశం లేదు. ఇప్పటికైనా బొడ్డు శ్రీధర్ నీ రెడ్డి హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని ముఖ్యంగా ఆయన హత్య కేసు విషయంలో అప్పట్లో నియమించిన షిట్ దర్యాప్తు బృందం అడ్రస్సు లేకుండా పోయిందని మొక్కుబడిగా షిట్ దర్యాప్తు బృందంతోపాటు వనపర్తి జిల్లా పోలీసులు పోలీసు ఉన్నతాధికారులు బాధ్యత వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిన్న చిన్న కేసులలో చిన్న చిన్న విషయాలలో జోక్యం చేసుకుంటున్నా పోలీసులు ఒక హత్య చేసిన నిందితులను ఎందుకు అరెస్ట్ చేయలేదని దానికి వనపర్తి పోలీసులు సమాధానం చెప్పాలని లేకపోతే పోలీసుల పైన ప్రజల్లో పూర్తిగా నమ్మకం కోల్పోక తప్పదని తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు జోగులమ్మ గద్వాల జిల్లా మల్టీజోన్ పోలీస్ అధికారులు సమాధానం చెప్పాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా పోలీసులు పని చేస్తున్నారని అందుకే ప్రజలు పోలీసులు అంటే భయభ్రాంతులకు గురవుతున్నట్లు ప్రాథమిక సమాచారం. బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య విషయంలో వనపర్తి పోలీసులతోపాటు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఆయన హత్య ఏ విధంగా జరిగినా నిందితుల అరెస్టులో జాప్యం నిర్లక్ష్యం పట్ల విమర్శలు వస్తున్నాయి. శ్రీధర్ రెడ్డి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి..

# విగ్రహానికి పూలమాలలు, నివాళులు: కాంగ్రెస్ నాయకులు

## పట్టణ అధ్యక్షులు తూమ్ మధు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల కార్యక్రమం.

## ఐటి విప్లవం 18 ఏళ్లకే ఓటు హక్కు రాజీవ్ గాంధీ దురదృష్టి కి నిదర్శనం, తూమ్ మధు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

**వేములవాడ, ప్రతినిధి మే 21 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని తిప్పాపూర్ లో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. వేములవాడ పట్టణ అధ్యక్షులు తూమ్ మధు ఆధ్వర్యంలో తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తూమ్ మధు మాట్లాడుతూ దేశ సాంకేతిక సామాజిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారు అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మాట్లాడుతూ భారత దేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనది అని అన్నారు. భారత దేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక ఐటి రంగ వృద్ధికి టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి దేశ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ



ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంతో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నీ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత వసతితో కూడిన విద్యను అందించడం కోసం దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని నాయకులు కొనియాడారు. దేశంలో అంతర్గత భద్రత శాంతిని పెంపొందించడానికి అస్సాం, మేజోరం, పంజాబ్ ప్రాంతాలలో చారిత్రాత్మక శాంతి ఒప్పందాలను కుదుర్చుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్, కౌన్సిలర్లు ఎలా శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పీర్ మహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, ఇన్నారెడ్డి, ముప్పిడి శ్రీధర్, అక్కనపల్లి నరేష్ ,నాగుల విష్ణు, దండుగుల తిరుపతి, నాగుల మహేష్, నాగుల రవీందర్, అంబటి చందు, దాడి మల్లేశం, కూడా దేవయ్య, దేవేంద్ర, పల్లెపు రాజేందర్ పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

# మండల కేంద్రంలో “తువ్వాల” పాట పోస్టర్ విడుదల



**కల్వకుర్తి / ఊర్కొండ మే 21, ( ప్రజా ప్రతిభ );**

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలో తువ్వాల పాట పోస్టర్ విడుదల చేశారు. తువ్వాల మనిషి పుట్టుక నుండి మరణం వరకు తోడుగా ఉంటుందని దాని ప్రత్యేకత చాటుతూ కవి ,రచయిత రామ్ పెరుమాండ్ల తువ్వాల పాట రచించారు. పాటకు నిర్మాతగా మాదారం సర్పంచ్ చిక్కొండ్ర మల్లేష్ మాధారం సర్పంచ్ ,. గానం కేషమళ్ల అనిల్ పెద్దపూర్, కొరస్ సురేష్ ఎల్లికంటి ,నరేష్ నాయక్ వాడిత్యవత్ పాడారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ పోలే రాజు ,మాధారం సర్పంచ్ చిక్కొండ్ర మల్లేశ్ ,సంతోష్, సందీప్ పి కే మెలోడీస్ యూట్యూబ్ ఛానెల్ వారు తదితరులు పాల్గొన్నారు. పాట విడుదల పట్ల మండల ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు. తప్పక అందరూ ఆదరించాలని కోరారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

## భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ.

## తుంగతుర్తి రవి

## రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బోడుప్పల్ సర్కిల్ /మేడిపల్లి: మే 21, ( ప్రజా ప్రతిభ): శంకర్ చారి :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తుంగతుర్తి రవి గారు మాట్లాడుతూ?భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ గారు. నేడు మనం వాడుతున్న టెలికాం, సమాచార సాంకేతిక విప్లవానికి ఆయనే పునాది వేశారని.?పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిపి, గ్రామాలకు నేరుగా నిధులు అందేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిదేనని కొనియాడారు. రాజీవ్ గాంధీ గారి ఆశయాలను, ఆయన దేశానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత మరియు కాంగ్రెస్ కార్యకర్తలు దేశాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నడుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జంగచారి, భాస్కర్,రంజిత్ కుమార్ రెడ్డి,కవిడె కుమార్,మోహన్ కుమార్, అడ్వకేట్ నాగరాజు,మహ్మద్ మజర్,బర్రె నాగరాజు,సోమయ్య, శరత్ గౌడ్, కపిల్,మహిళా అధ్యక్షురాలు ఎన్ ఎన్ కె దుర్గా, పరమేశ్వరి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# స్పార్క్ డెంటల్ క్లినిక్ ఘనంగా ప్రారంభం



**ఉప్పల్, మే 21(ప్రజా ప్రతిభ )**



ఉప్పల్‌లోని స్వరూప్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్ డెంటల్ క్లినిక్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు సీనియర్ డెంటల్ సర్జన్స్ పి. ప్రీతీ(బిడిఎస్) , జె. సౌజన్య (బిడిఎస్ ) లతో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండడం ఎంతో ముఖ్యమని, ఉప్పల్ ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో డెంటల్ క్లినిక్ ప్రారంభం కావడం ఆనందకరమని అన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శుక్రవారం
మే 22, 2026

## డబుల్ బెడ్‌రూమ్

# ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలి


**హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ కి వినతి పత్రం అందజేత.**

**ఎంపిక ప్రక్రియలోజరుగుతున్న లోపాలను సరిదిద్ది వెంటనే ఇండ్లు పంపిణీ.**

**నిజమైన అర్హులకు అంద కుండా, సొంత ఇల్లు ఉన్న వారికి లేదా ఒకే కుటుంబానికి ఇండ్లు.**

**3వ వార్డు కౌన్సిలర్ గందె శ్రీనివాస్, 4వ వార్డు కౌన్సిలర్ ప్రతాప్ తార తిరుమల్ రెడ్డి.**






**హుజురాబాద్ ప్రతినిధి, మే 21, ప్రజా ప్రతిభ:**
హుజూరాబాద్ మున్సిపాలిటీ లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలోజరుగుతున్న లోపాలను సరిదిద్ది వెంటనే ఇండ్లు పంపిణి చేయాలని మున్సిపల్ కమిషనర్ కిషన్ కి వినతి పత్రాన్ని 3వ వార్డు కౌన్సిలర్ గందె శ్రీనివాస్, 4వ వార్డు కౌన్సిలర్ ప్రతాప్ తార తిరుమల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిజమైన అర్హులకు ఇళ్లు అందకుండా, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న వారికి లేదా ఒకే కుటుంబానికి చెందిన పలువురికి ఇండ్లు కేటాయించడం బాధా కరమన్నారు. ముఖ్యంగా అనాథలు, వికలాంగులు, వితంతువులు వంటి నిరుపేద వర్గాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా మళ్లీ సర్వే నిర్వహించి పారదర్శకంగా ఇండ్లను కేటాయించాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రజలలో అనుమానాలు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో మృతిచెందిన

# కుటుంబానికి ఆర్థిక సహాయం

**మృతిచెందిన కోడేపాక రాజు కుటుంబానికి స్థానికులు అండ.**

**ఐదవ వార్డు సభ్యురాలు దాట్ల కళ్యాణి-రమేష్ ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం.**

**గ్రామంలో మరింత మంది దాతలు ముందుకు వచ్చి రాజు కుటుంబానికి తమ వంతు సహాయం.**




**రేగొండ ప్రతినిధి, మే 21, ప్రజా ప్రతిభ:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రాయపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కోడేపాక రాజు కుటుంబానికి స్థానికులు అండగా ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ ఐదవ వార్డు సభ్యురాలు దాట్ల కళ్యాణి-భర్త రమేష్ తరఫున ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేసి సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకుతోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు ఇలాంటి సహాయ కార్యక్రమాలు ధైర్యం, ఆదరణను అందిస్తాయని వారు తెలిపారు. అలాగే గ్రామంలో మరింత మంది దాతలు ముందుకు వచ్చి రాజు కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలని కోరారు. కష్ట సమయంలో చేయూత ఇవ్వడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం: వెంకటం పల్లి

**వేములవాడ, ప్రతినిధి మే 21 (ప్రజా ప్రతిభ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం రూరల్, వెంకటం పల్లి గ్రామంలో ఈరోజు ఉపాధి హామీ పని ప్రదేశంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పనిచేస్తున్న కూలీలకు వెంకటంపల్లి సర్పంచ్ ఆవునూరు లక్ష్మి-చిన్న నరసయ్య ఉపసర్పంచ్ వెలిశాల మల్లేశం, వార్డు నెంబర్లు దయాసాగర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవులూరి వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత ఉన్నందున వారికి సలహాలు, సూచనలు చేసి చల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. నిన్నటి రోజున ప్రభుత్వం విడుదల చేసిన అగ్రికల్చర్ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆత్మ కమిటీ నియమాకంలో భాగంగా వెంకటం పల్లి గ్రామ బండ శ్రీనివాస్ యాదవ్ గారికి అవకాశం ఇచ్చినందుకు సర్పంచ్ మరియు పాలకవర్గం శాలువాతో సన్మానం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మరియు ఇందిరమ్మ కమిటీ నెంబర్లు, మంకు మల్లయ్య, గ్రామ ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెలిశాల చిన్న మల్లేశం, బాలరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల నరసయ్య, బాలరాజు పల్లి సర్పంచ్ నేదురి ప్రేమలత, వార్డు నెంబర్ ఎల్లయ్య, బండ లచ్చిరెడ్డి, నా రెడ్డి, భూపతిరెడ్డి, నారెడ్డి లచ్చిరెడ్డి, ఆవులూరి దేవయ్య, రాము, నూరి దేవయ్య , కౌసల్య, లావణ్య ,లక్ష్మి ఉపాధి హామీ కూలీలు,

# దేశం కోసం రాజీవ్ ప్రాణ త్యాగం

**ఆధునిక భారత నిర్మాణ శిల్పి మాజీ ప్రధాని**

**స్వర్గీయ రాజీవ్ గాంధీ**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 21 (ప్రజా ప్రతిభ)**

మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఈ సందర్భంగ మాట్లాడుతూ.. దేశం కోసం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తో మాతృమూర్తి ఇందిరా గాంధీ ప్రాణ త్యాగం చేశారని సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంతేకాక భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణ శిల్పి, యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన స్వర్గీయ రాజీవ్ గారి గాంధీ ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలని సూచించారు.దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో కీలకమైనదనికంప్యూటర్ విప్లవానికి నాంది పలికి, సమాచార సాంకేతికత అభివృద్ధికి బాటలు వేసిన మహానేతగా ఆయన చిరస్మరణీయులు. అని ప్రశంసించారు.గ్రామీణాభివృద్ధి, విద్య, యువత సాధికారత, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.యువ భారతానికి కొత్త దిశను చూపిస్తూ దేశ అభివృద్ధి కోసం ఆధునిక ఆలోచనలతో ముందుకు సాగిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ ఆయన ఆశయాలు, సేవా తత్వం నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా ప్రార్థిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

**రంగంలోకి ట్రాన్స్పోర్ట్ అధికారులు**

**స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న అధికారులు**

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 21 (ప్రజా ప్రతిభ)**

ఉమ్మడి జిల్లాల్లో వివిధ ప్రవేట్ పాఠశాలలకు చెందిన స్కూల్ యజమానులు తమ తమ స్కూల్ బస్సులను నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి జిల్లాలోని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు. సందర్భంగా వివిధ ప్రవేట్ పాఠశాలలకు చెందిన స్కూల్ బస్సులను ఫిట్నెస్ తనిఖీ నిర్వహిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్కూల్ యజమానియాలను హెచ్చరిస్తున్నారు.ఫిట్నెస్ సర్టిఫికేట్ లేని బస్సులకు అనుమతి లేదన్న రవాణా శాఖవిద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులుడ్రైవర్లకు మెడికల్ సర్టిఫికేట్ తప్పనిసరి ఉండాలనిడ్రైవర్ల కంటి చూపు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్ చేయాలని స్పష్టంకాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల రవాణా నిషేధంసిటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించొద్దని హెచ్చరిక నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, బస్సుల సీజ్స్కూల్ బస్సులను ప్రైవేట్ పనులకు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని వనపర్తి, నాగర్ కర్నూల్ గద్వాల, నారాయణపేట, జిల్లాలో లోని ప్రైవేట్ పాఠశాలల స్కూల్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ పరీక్షలకు నిర్వహించారు.ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిబస్సుపై పాఠశాల పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలని సూచన విద్యార్థుల వివరాలు, సీటింగ్ నంబర్లు డ్రైవర్ వద్ద ఉండాలి ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిపసుపు రంగు బస్సులను మాత్రమే నడపాలని ఆదేశాలుబస్సులపై నాలుగు వైపులా పార్కింగ్ లైట్లు ఏర్పాటు చేయాలిడ్రైవర్లకు హెవీ లైసెన్స్‌తో పాటు 5 ఏళ్ల అనుభవం తప్పనిసరి60 ఏళ్లలోపు డ్రైవర్లకే అనుమతి డ్రైవర్లకు యూనిఫామ్ తప్పనిసరి చేయాలని సూచనప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు రోడ్డు భద్రత అవగాహన సదస్సులకు డ్రైవర్లు, క్లీనర్లు హాజరు కావాలిడ్రైవర్లకు ప్రతి నెల బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించాలివిద్యార్థుల భద్రత కోసం బస్సుల్లో సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలి బస్సు మెట్లు విద్యార్థులకు అనుకూలంగా ఉండాలని సూచన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే యాజమాన్యాలను వదిలిపెట్టబోమన్న డీటీఓ ఫిట్నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తామని రవాణా శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.






## భారత మాజీ ప్రధానమంత్రి

# స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

**హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు.**

**ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పేషేంట్ల మంచి చేడులు వారికి ఆరటి పండ్లు పంపిణీ.**

**మున్సిపాలిటీ చెర్మెన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ, అధ్యక్షులు, మహిళా విభాగం.**



**హుజురాబాద్ ప్రతినిధి, మే 21, ప్రజా ప్రతిభ:**
గురువారం రోజు భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి





ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పేషేంట్ల మంచి చేడులు తెలుసుకొని వారికి ఆరటి పండ్లు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపాలిటీ చెర్మెన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మహిళా విభాగం మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతి నిధులు, జిల్లా కార్యదర్శులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, జిల్లా మహిళా నేతలు, కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# షాపులలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**వేములవాడ రూరల్ మండలం పరిధిలోని**

**గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్, బస్టాండ్ ప్రాంతాలలో**

**నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు నిర్వహణ.**

**మత్తు పదార్థాల విక్రయాలు రవాణాపై కఠిన చర్యలు తప్పవు ఎస్సై వెంకట్రాజం.**

**వేములవాడ, ప్రతినిధి మే 21 (ప్రజా ప్రతిభ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాలలో కిరాణా ,పాన్ షాప్స్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గీతే గారి ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమానస్పద



వ్యక్తులు వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనకి చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన భద్రత చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని, వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 21 (ప్రజా ప్రతిభ):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి అధికారులను ఆదేశించారు. ఈజిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

# మాజీ ప్రధాన మంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి నివాళులు సమర్పించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మే 21 (ప్రజా ప్రతిభ)**

గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ షామీర్పేట్ డివిజన్ దేవరయంజాల్ లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు. మాజీ ప్రధాన మంత్రి,భారత రత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడిగా ఆయనను కొనియాడారు. ముఖ్యంగా కంప్యూటర్,టెలికాం రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లిన నాయకుడిగా గుర్తుచేశారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించి,భారత భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. అలాగే 18 సంవత్సరాల వయస్సు వచ్చిన యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచారని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చిన రాజీవ్ గాంధీ, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పరిపాలనలో మహిళల పాత్రను బలపరిచారని అన్నారు. మహాత్మాగాంధీ,ఇందిరాగాంధీ వంటి మహానాయకుల స్ఫూర్తితో దేశ సమగ్రత,అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలు,సిద్ధాంతాల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి.బాలేష్,మాజీ ఉపసర్పంచ్ టి.శంకర్ గౌడ్,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పి.లక్ష్మీనారాయణ,మాజీ ధర్మకర్తలు వి.మురళి గౌడ్,బి.కొండల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బి.జనార్ధన్ రెడ్డి,యస్.వేణుగోపాల్ రెడ్డి,కె.రాము,యం.సాయి కుమార్,యస్.ఆనంద్,సి.బిక్షపతి,బి.భూపాల్ రెడ్డి,కె.లక్ష్మణ్,జి.బాబు,బి.మధుసూదన్ రెడ్డి,సి.మణిదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# భారత ఐటీ విప్లవ సారథి రాజీవ్ గాంధీ

## - కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల అంజి

**ములకలపల్లి , మే21 (ప్రజా ప్రతిభ):**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని రాజుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి. అనంతరం మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు చేసిన ప్రాణ త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదు. 1991 మే 21న తమిళనాడు లోని శ్రీపెరుంబుదూర్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఆయన మరణించడం దేశానికి తీరని లోటు. కేవలం 40 ఏళ్లకే ప్రధాని అయి.. దేశంలో టెలికమ్యూనికేషన్, సాంకేతిక విద్య, కంప్యూటర్ యుగానికి రాజీవ్ గాంధీ పునాది వేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళలకు 33% రిజర్వేషన్ల ఆలోచన, మరియు యువత కోసం ఓటు హక్కు వయస్సును 18 ఏళ్లకు తగ్గించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. రాజీవ్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, సర్పంచ్ కొర్సా చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

## పర్యాటక వారోత్సవాల్లో భాగంగా గోడపత్రిక ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే21(ప్రజా ప్రతిభ):**

పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు.
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహజ సిద్ధమైన అటవీ ప్రాంతాలు జలాశయాలు ఆధ్యాత్మిక క్షేత్రాలు పర్యావరణ పర్యాటక ప్రాంతాలు విస్తారంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కిన్నెరసాని, భద్రాచలం దేవస్థానం, తుమ్మలచెరువు, బెంగాలపాడు, పర్ణశాల తదితర ప్రాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు తమ వీడియోలు ఫొటోలు ప్రత్యేక కథనాల ద్వారా పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చిన్న వ్యాపారులు హస్తకళాకారులు గిరిజన ఉత్పత్తుల విక్రేతలకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సహజ సౌందర్యం ఆధ్యాత్మిక ప్రాధాన్యత చారిత్రక విశేషాలను ఆకర్షణీయంగా ప్రజలకు చేరవేస్తే మరింత మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశముందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పర్యాటక ప్రాంతాల ప్రచారం వేగంగా విస్తరిస్తోందని యువత ఎక్కువగా డిజిటల్ వేదికలను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇన్ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత పరిరక్షణ ప్రకృతి సంరక్షణ స్థానిక సంప్రదాయాలకు గౌరవం కల్పించేలా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పర్యాటక ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యాటక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలు చారిత్రక ప్రాధాన్యత సందర్శనీయ స్థలాల వివరాలతో రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి , వివిధ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బి.యన్.రెడ్డి నగర్‌లో బాలాజీ స్వీట్ హౌస్ ఘనంగా ప్రారంభం






**బి.ఎన్.రెడ్డి నగర్, మే 21(ప్రజా ప్రతిభ )**

బి.యన్.రెడ్డి నగర్ బి.డి.రెడ్డి గార్డెన్ రోడ్ టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ స్వీట్ హౌస్ ని నిర్వాహకులు సర్వన్ రావు గురువారం తమ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బి.యన్ రెడ్డి నగర్ లో తమ బాలాజీ స్వీట్ హౌస్ రెండవ బ్రాంచ్ ను నూతనంగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. భువనగిరిలో తమ మొదటి బ్రాంచ్ కస్టమర్స్ ప్రోత్సాహంతో విజయవంతంగా ముందుకు సాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కూడా తమను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ వద్ద నాణ్యమైన రుచికరమైన ప్యూర్ గీ స్వీట్స్, నమ్ కిన్స్, స్నాక్స్ , చాట్ వంటి పదార్థాలు సరసమైన ధరలకే కస్టమర్స్ కి అందిస్తున్నామని తెలిపారు. డెలివరీ సౌకర్యం కూడా లభిస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా స్వీట్స్ పై కొంత తగ్గింపు కూడా లభిస్తుందని కాలనీ వాసులు ప్రజలు తమ స్వీట్ హౌస్ ని సందర్శించి రుచికరమైన ఐటమ్స్ ని కొనుగోలు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మహావీర్ సింగ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ లో కోకోబి చిల్డ్రన్స్ ప్లే జోన్ అండ్ పార్టీ ఏరియా ఘనంగా ప్రారంభం





**నాగోల్, మే 21(ప్రజా ప్రతిభ )**

నాగోల్ డివిజన్ బండ్లగూడ రోడ్ పిఎంఆర్ కన్వెన్షన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కోకోబీ చిల్డ్రన్స్ ప్లే జోన్ ఌ పార్టీ ఏరియా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ హాజరై గురువారం నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతల సురేందర్ యాదవ్ మాట్లాడుతూ..చిన్నారుల వినోదం, కుటుంబాల ఆనందాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ ప్లే జోన్ అండ్ పార్టీ ఏరియా నాగోల్ ప్రాంత ప్రజలకు మంచి వినోద కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లల కోసం సురక్షితమైన ఆట స్థలాలు, కుటుంబ సభ్యులు కలిసి ఆనందంగా గడిపే వాతావరణం సమాజానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. వ్యాపార రంగంలో ముందుకు వస్తున్న యువతను ప్రోత్సహించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమాలు స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, బంధు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ రాజీవ్ గాంధీ

### వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న కావలి చంద్రశేఖర్‌లి

**( షాబాద్ ప్రజా ప్రతిభ మే 21)**



రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ , షాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఈగ ప్రభాకర్ రెడ్డి సర్పంచులు కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య , కుమ్మరి లావణ్య చెన్నయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , శ్రీనివాస్,నరసింహ, కృష్ణ, శేఖర్, రవి ,సంజీవ, సూర్య ,రాజు, సుభాష్ రెడ్డి, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి హామీ కార్మికుల సంఖ్యను పెంచాలి

## పనిస్థలాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే21(ప్రజా ప్రతిభ):

ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచాలని పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఏంఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో కార్మికులకు తాగునీరు నీడ కోసం టెంట్లు ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పని సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆక్టివ్ జాబ్ కార్డుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఉపాధి హామీ పనులపై గ్రామస్థులకు మరింత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచి గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాస్టర్ కార్డులు పరిశీలించి ఒక కుటుంబం నుంచి ఎంతమంది పనులకు వస్తున్నారు. పని దినాలు సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని ప్రతి కార్మికుడి హాజరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సర్పంచ్ కంగాల అంజలి, డిఆర్డిఓ విద్యాచందన, తాసిల్దార్ శిరీష, పంచాయతీ సెక్రటరీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# వ్యవసాయ మార్కెట్‌ను తనిఖీ చేసిన కలెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే21(ప్రజా ప్రతిభ):

లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్న కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు నిల్వలు అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ మండలాల నుంచి రైతులు మొక్కజొన్నతో మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన ట్రాక్టర్లు లారీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ గోడౌన్లలో అందుబాటులో ఉన్న నిల్వ సామర్థ్యం గోడౌన్ల వినియోగం రవాణా ఏర్పాట్లు హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ కమిటీ మార్కెట్‌లో సుమారు 2500 మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నను ఈ మార్కెట్‌కు మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.మార్కెట్ యార్డులో మొక్కజొన్న బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వివిధ మండలాల నుంచి వచ్చిన ట్రాక్టర్లు లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన హమాలీలు యంత్ర సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం సుమారు 110 మంది హమాలీలు విధుల్లో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కజొన్న బస్తాల తూకం నిల్వ రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాలని అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డులో రైతులకు తాగునీరు నీడ ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో తాసిల్దార్ శిరీష, వ్యవసాయ, మార్కెట్ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా రోగులకు పండ్లు పంపిణి

బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 21.




మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, జగ్గుతండా సర్పంచ్ జయంతి, వెంకటకృష్ణ లు ఆసుపత్రిలోని రోగులకు డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు బ్రేడ్ ప్యాకిట్స్ పంపిణి చేసి సేవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవాలను నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు సరీత,జగ్గుతండ వార్డుసభ్యులు,యాకేష్,పావని,దుర్గరావు,కొండపల్లి లక్ష్మి,సత్తిరెడ్డి,భద్రయ్య,జనార్ధన్,వెం కటేశ్వర్లు,క్రాంతి ,భావాణి,సూర్యనారాయణ,మల్లయ్య, సైదులు,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలోని 17వ వార్డులో పారిశుద్ధ్యపనులు వేగవంతం

## 17వ వార్డులో డ్రైనేజీల శుభ్రత కార్యక్రమం

## సర్పంచ్ పూనెం కృష్ణ ఆదేశాలతో పారిశుద్ధ్య పనులు

## కాలనీ ప్రజలకు ఉపశమనం కలిగించిన డ్రైనేజీ శుభ్రత

## సున్నం భూలక్ష్మి ఆధ్వర్యంలో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం

భద్రాచలం మే 21 (ప్రజా ప్రతిభ )





భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని 17వ వార్డులో గురువారం ఉదయం పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ ఆదేశాల మేరకు వార్డు సభ్యురాలు సున్నం భూలక్ష్మి ఆధ్వర్యంలో కాలనీలోని డ్రైనేజీలను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలు మరియు చెత్త పేరుకుపోవడం వల్ల డ్రైనేజీలు మూసుకుపోయి కాలనీలో మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ ప్రజలు సర్పంచ్ దృష్టికి మరియు వార్డు మెంబర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ పూనెం కృష్ణ పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. కాలనీ అంతటా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం వల్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. డ్రైనేజీలు శుభ్రపరచడంతో దుర్వాసన తగ్గడంతో పాటు దోమల సమస్య కూడా తగ్గే అవకాశం ఉందని స్థానికులు

పేర్కొన్నారు.వార్డు సభ్యురాలు సున్నం భూలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కుందవరపు శ్యామ్‌తో పాటు కాలనీ యువత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని పారిశుద్ధ్య కార్యక్రమానికి సహకరించారు. డ్రైనేజీల శుభ్రత పనులను వేగంగా పూర్తి చేసినందుకు కాలనీ ప్రజలు సర్పంచ్ పూనెం కృష్ణకు, వార్డు సభ్యురాలు భూలక్ష్మికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యురాలిని అభినందించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడితే ప్రజారోగ్యం కూడా మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు.

# భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

## రాజీవ్ గాంధీ సేవలను స్మరించిన కాంగ్రెస్ నాయకులు

## ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీవ్ గాంధీ చేసిన కృషి మరువలేనిది

## దేశ ఐక్యతకు ప్రతీక రాజీవ్ గాంధీ

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సభ

భద్రాచలం మే 21 (ప్రజా ప్రతిభ )





భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అలాగే కునవరం రోడ్డులో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవితతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.సాంకేతిక రంగ అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థలకు అధికారం బదలాయింపు వంటి అనేక సంస్కరణలను రాజీవ్ గాంధీ దేశానికి అందించారని తెలిపారు. యువ భారత నిర్మాణానికి ఆయన వేసిన బాట ఇప్పటికీమార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా "ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న సందర్భంగా ప్రతి భారతీయుడు హింసను తృణీకరించి శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యతను దెబ్బతీసే శక్తులను ప్రజలు తిప్పికొట్టాలని, "సమైక్యతే మన శక్తి -- శాంతియుత భారతమే మన లక్ష్యం" అనే భావనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.అలాగే యువత దేశభక్తి, మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, చుక్కా సుధాకర్, దుద్దుకురి సాయిబాబా, దరపునేని రాంబాబు, పడిసిరి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, గుండెపెల్లి హనుమంతురావు, ఎండి భషీర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, మండల కార్యదర్శి మాచినేని భాను, ఏలురి రాము, మహిళా నాయకురాలు ములకలపల్లి మదారి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో భగ్గుమంటున్న ఎండలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

## వడదెబ్బల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## బస్ స్టాండ్లు, మార్కెట్ల వద్ద చల్లని తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## వృద్ధులు, చిన్నారులు, గర్భిణీల రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం

భద్రాచలం మే 21 (ప్రజా ప్రతిభ)



భద్రాచలం ప్రాంతంలో రోజురోజుకూ ఎండ తీవ్రత పెరిగి 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం జిల్లా, మండల స్థాయి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకుడు ఇమంది నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, కూలీలు, రోడ్లపై పనిచేసే కార్మికులు, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు వంటి వారు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హీట్‌వేవ్ ప్రభావం కనిపిస్తోందని, భద్రాచలంలో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రభుత్వం మరియు స్థానిక అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయట తిరగవద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. గ్రామాలు, కాలనీలు, బజార్లు, ప్రధాన కూడళ్లలో హీట్‌వేవ్ అలర్ట్ ప్రకటనలు మైకుల ద్వారా తెలియజేయాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అలాగే బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రుల వద్ద చల్లని తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రయాణికులు మరియు ప్రజలకు ఉచితంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, గ్లూకోజ్, చల్లని నీళ్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ సిబ్బంది ప్రధాన రహదారులపై నీళ్లు చల్లడం ద్వారా కొంతవరకు ఉష్ణోగ్రతలను తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రత్యేక హీట్ స్ట్రోక్ వార్డులు సిద్ధం చేయాలని, అవసరమైన మందులు, సాలైన్‌లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు వడదెబ్బ లక్షణాలు, చికిత్స విధానాలపై ప్రత్యేక సూచనలు జారీ చేయాలని, గ్రామస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.గ్రామాలు, కాలనీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటూ, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి పవర్ కట్‌లు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు.ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎక్కువగా నీళ్లు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, తలకు గుడ్డ కట్టుకోవడం, చిన్నపిల్లలను ఎండలో బయటకు పంపకపోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు చర్యలు తీసుకుంటే వడదెబ్బ మరణాలను నివారించవచ్చని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని భద్రాచలం బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకుడు ఇమంది నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

## కలెక్టర్ అంకిత్ సూచన

## ఐడీఓసీలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే21(ప్రజా ప్రతిభ):**

ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ అంకిత్ సూచించారు. ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన క్రమశిక్షణ ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ ఎస్సీ సంక్షేమ శాఖ పౌర సరఫరాల శాఖ కార్మిక శాఖ ఉపాధి కల్పన శాఖ వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు విధుల నిర్వహణ ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈరోజు జీతంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు. ప్రతి శాఖలో అధికారులు ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన క్రమశిక్షణ పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే21 (ప్రజా ప్రతిభ):**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను మరొసారి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని బిఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం బంగ్లాస్ నందు ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఇనపనూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సింగరేణిలో ఉన్న అన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలకు సిద్ధం కావాలని బి.ఎం.ఎస్ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిపోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయలేదని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇఎస్ఐ ఖాతాలలో డబ్బులను చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎంపీఫ్ పాస్బుక్కులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, భాగ్యలక్ష్మి, మాధురి, మానస, శేష సాయి, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం పోలీసుల అప్రమత్తతతో భారీ గంజాయి పట్టివేత

## గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న భద్రాచలం పోలీసులు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ హెచ్చరిక

## గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవు : డీఎస్పీ

**భద్రాచలం, మే 21( ప్రజా ప్రతిభ):**

భద్రాచలం పట్టణ పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. డీఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి భద్రాచలం ఊరు చివరనున్న కొల్లుగూడెం ర్యాంప్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో కూనవరం రోడ్ వైపు నుంచి భద్రాచలం వైపు వస్తున్న మోటార్ సైకిల్‌ను ఆపి తనిఖీ చేయగా, అందులో ప్రయాణిస్తున్న మురళీకృష్ణ (భద్రాచలం), గుండి వంశీకృష్ణ, తెల్లం ముఖేష్ (దుమ్ముగూడెం మండలం) వద్ద రెండు ప్యాకెట్లలో 12.928 కిలోల గంజాయి లభ్యమైంది.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.6,46,400గా పోలీసులు తెలిపారు. అలాగే ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. నిందితులు ఒడిశాకు చెందిన విక్రం, శంకర్ అనే వ్యక్తుల వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి భద్రాచలానికి తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.ఈ మేరకు భద్రాచలం పట్టణ ఎస్ఐ వి. సతీష్ కేసు నమోదు చేయగా, దుమ్ముగూడెం ఇన్‌స్పెక్టర్ మరియు భద్రాచలం ఇంచార్జ్ వెంకటప్పయ్య నిందితులను రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.




# ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

**వలిగొండ మే 21 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**



వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డీఆర్‌డీఓ నాగిరెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి అధ్యక్షతవహించారు.సమావేశంలోకార్మికులమొబిలైజేషన్, సోక్‌పిట్స్ నిర్మాణం,అంగన్‌వాడీ భవనాలనిర్మాణం,ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షనిర్వహించారు.ప్రతి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.త్వరలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పనుల స్థితిగతులను పరిశీలిస్తామని, విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే సీబీఎస్ వెరిఫికేషన్‌ను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.పెన్షన్లు పొందుతూమరణించిన లబ్ధిదారుల వివరాలను వెంటనే గుర్తించి,వారి పెన్షన్లను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం నుంచి అందిన సమాచారం ప్రకారం వివిధ వర్గాలకుసంబంధించిన కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు.అందువల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,వర్గాల వారీగా జాబితాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.అదేవిధంగా ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను సమావేశంలో వివరించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం ప్రయోజనాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత,ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ రమ్యశ్రీ,ఏపీఓ పరశు రాములు ఈసీ విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ ఎం.డిసమీయుద్దీన్,ఏఈ హౌసింగ్ కిరణ్ అశోక్,హౌసింగ్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి యువతపై చేసిన కామెంట్స్‌ని వ్యతిరేకించండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే21 (ప్రజా ప్రతిభ):**

గత నాలుగు రోజుల కిందట సుప్రీంకోర్టు న్యాయమూర్తి యువతపై చేసిన కామెంట్స్ ని యావత్ యువత మొత్తం వ్యతిరేకించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. రుద్రంపూర్ లో గురువారం డివిజన్ నాయకులు ఎన్.సంజీవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు పని పాట లేకుండా కొంతమంది జర్నలిస్టులాగా మేధావుల్లాగా సోషల్ మీడియా యాక్టివిటీగా ఆర్టిఐ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ ఈ వ్యవస్థ పై దాడి చేస్తున్నారని ఇదంతా టైం పాస్ వ్యవహారాలని న్యాయమూర్తి అనడం సరైనది కాదని అన్నారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి వాటిని భర్తీ చేయడం లేదని చదువుకున్న యువత ఉద్యోగాలు లేక కన్న తల్లిదండ్రులకు కుటుంబానికి మూడు పూటలా తిండి పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. అలాంటి యువతకు అండగా నిలవాల్సిన కోర్టులు కించపరుస్తూ మాట్లాడడం సరైనది కాదని విమర్శించారు. ఇప్పటికైనా యువతని చీడపురుగులతో పోల్చకుండా ఆదర్శవంతమైనటువంటి మహోన్నతులతో పోలుస్తూ వారికి ఉద్యోగ ఉపాధి కల్పించాలని సౌకర్యాలు నెలకొల్పాలని ఆ వైపున ఆలోచన ఉండాలి తప్పితే యువతను కించపరిచే విధంగా ఉండకూడదని వారన్నారు. తక్షణమే న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ సంజీవ్, విజయ్ కుమార్, అశోక్, రమేష్, జి.వెంకన్న, కే.సతీష్, కోటి, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ ఉద్యోగుల ఐ ఎన్ టీ యూ సి 327 జెండా ఆవిష్కరణ



**గుర్రంపోడు మే 21 : ప్రజా ప్రతిభ**

కార్మికుల ఐక్యతే విజయానికి బాట అని, హక్కుల సాధన కోసం విద్యుత్ ఉద్యోగులందరూ ఒకే తాటిపైకి రావాలని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 ( ఐ ఎన్ టీ యూ సి ) నాయకులు పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్ పరిధిలోని గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామ సబ్–స్టేషన్‌లో గురువారం యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లైన్‌మెన్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సెక్రటరీ నిరంజన్ ఆలీ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎండ, వాన, అర్ధరాత్రి అనే తేడా లేకుండా, ప్రాణాలను సైతం పణంగా పెట్టి 24 గంటల పాటు ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందిస్తున్న ఘనత విద్యుత్ వీరులకే దక్కుతుందన్నారు. కార్మికుల నిరంతర శ్రమ వల్లే గ్రామాలు వెలుగులతోక ళకళలాడుతున్నాయని కొనియాడారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పూర్తి స్థాయి భద్రతా చర్యలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం సబ్–స్టేషన్ ప్రాంగణం కార్మిక శక్తి జిందాబాద్ విద్యుత్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ బంగారు రవికుమార్, విద్యుత్ శాఖ సిబ్బంది, కార్మిక సంఘ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# ఉపాధి హామీ మహిళా కూలీకి ప్రమాదం



**పెన్ పహాడ్, మే 21 (ప్రజా ప్రతిభ):**

ఉపాధి పనులకు వెళ్లిన మహిళా కూలీ కాలు జారి పడిపోయి ఎడమ కాలు విరగడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించిన సంఘటన మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఏపీవో రవి తెలిపిన వివరాలిలా ఉన్నాయి... గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఊర చెరువులో పూడికతీత పనులకు హాజరైన గ్రామానికి చెందిన జిల్లేపల్లి జగదాంబ పనులు ముగిసిన అనంతరం రెండో ఫోటోకు గ్రూప్ సభ్యుల వద్దకు కూలీలందరూ ఒకే దగ్గరికి వస్తున్న క్రమంలో కాలు జారి కింద పడిపోవడంతో మోకాలు కింద భాగంలో కాలు విరిగిందని హుటాహుటిన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రి తరలించడం జరిగిందని వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, ఈసీ ఏక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శుక్రవారం
మే 22, 2026

## వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి హామీ కూలి కుటుంబాన్ని పరామర్శించిన త్రిసభ్య కమిటీ



**పెన్‌పహాడ్, మే 21(ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మాచారం గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లి వడదెబ్బతో మృతి చెందిన కూలీ చిత్రం ఎల్లమ్మ (59) కుటుంబాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటైన త్రిసభ్య కమిటీ సభ్యులు తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ గోపికృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ లు గురువారం మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే ఘటనపై తోటి కూలీలు, స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. గత సోమవారం రాయిచెరువు పూడికతీత పనుల అనంతరం ఇంటికి వస్తుండగా ఎల్లమ్మ తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే వడదెబ్బతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమర్పించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ అజీజాబేగం, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### బాల్య వివాహాలు అరికట్టాలి..

## బాలికల హక్కులను కాపాడాలి





**పెన్ పహాడ్, మే 21(ప్రజా ప్రతిభ):**

బాల్యవివాహాలు అరికట్టి బాలికల హక్కులను కాపాడాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న తెలిపారు  మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బాల్యవివాహాల నిర్మూలన బాలల చట్టాలపై చట్టాలపై  యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో  అవగాహన కల్పించారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలలోపు అబ్బాయికి 21 సంవత్సరాలలోపు పెళ్లిలు చేస్తే చట్టప్రకారం నేరం  అన్నారు. పెళ్లిళ్లు పాల్గొన్న పురోహితులకు పాస్టర్లకు కాజాలకు మత పెద్దలకు చట్ట ప్రకారం శిక్షకు పాత్రులు అవుతారన్నారు.మైనర్ బాలిక పెళ్లిళ్లు చేస్తున్నట్టు ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే 1098, 100 కు సమాచారం అందించాలని తెలిపారు..పిల్లల హక్కు లను కాపాడి వారి బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో  పంచాయతీ కార్యదర్శి జానీ టెక్నికల్ అసిస్టెంట్ బుచ్చన్న, ఫీల్డ్ అసిస్టెంట్ కొండేటి వెంకటేష్ , ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

**మద్దూరు మే21, ప్రజా ప్రతిభ/జాకబ్,**



గత శనివారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన సిరిగిరి కనకయ్య (వార్డు సభ్యులు) కుమారుడు సిరిగిరి రాహుల్(16) సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు గ్రామస్థులు విలేఖర్లకు తెలిపారు.

### బయ్యారంలో ఘనంగా

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 21.**

మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బయ్యారం,జగ్గుతండా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు గుగులోత్ శాంతి కిషన్ నాయక్,బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన దార్శనిక నాయకుడిగా రాజీవ్ గాంధీ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.విద్య,సాంకేతికత, గ్రామీణాభివృద్ధి,ఆర్థిక రంగాల్లో ఆయన తీసుకొచ్చిన మార్పులు దేశ ప్రగతికి మూలస్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు.ఐటీ రంగానికి పునాది వేసి, టెలికమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికిన నాయకుడిగా రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్యాన్ని పెంచారని గుర్తుచేశారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమని,ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కిషన్ నాయక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి,వార్డు సభ్యులు ఎట్టి సరీత,మాజీ జిల్లా కార్యాదర్శి ములుకురి వీరారెడ్డి,కిసాన్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి, పెద్దినేని వెంకటేశ్వరరావు,జగ్గుతండా వార్డుసభ్యులు గంద్రాతి యాకేష్,బానోత్ స్వాతి,ఈసం పావని,మక్కల దుర్గరావు,కొండపల్లి లక్ష్మి,తగిర సత్తిరెడ్డి,నందగిరి భద్రయ్య,తునికిపాటి క్రాంతి,ఆకునూరి సూర్యనారాయణ,సునీల్, నాగబాబు,పులి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# కష్టాల కడలిలో మహిళా ఉద్యోగి

**- అప్పుల ఊబిలో కుటుంబం, న్యాయం కోసం ఆర్తనాదం**

**- "కట్టుకున్నోడు కాటికెళ్లే.. నమ్ముకున్నోడు నట్టేట ముంచే.. నా పిల్లలకు దిక్కెవరు..?" అంటూ కన్నీరుమున్నీరైన మహిళ**

**మహబూబాబాద్, మే 21 (ప్రజా ప్రతిభ):**

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి జీవితంలో చోటుచేసుకున్న విషాద ఘటనలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేధింపులు, అధికార దుర్వినియోగ ఆరోపణలపై ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది. బాధితురాలి గోప్యత, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇందులో పేర్కొన్న పేర్లు మార్పు చేయబడినవి.భర్త మృతితో మొదలైన కష్టాలుజిల్లాకు చెందిన లక్ష్మి (కల్పిత పేరు) అనే మహిళ సాధారణ కుటుంబంలో జన్మించింది. వివాహానంతరం భర్తతో సంతోషంగా జీవనం సాగిస్తున్న సమయంలో అనారోగ్యానికి గురైన ఆమె భర్త 2019లో మరణించాడు. కుటుంబానికి ఆధారమైన భర్తను కోల్పోయిన ఆమెకు ఇద్దరు చిన్నారుల బాధ్యత భుజాలపై పడింది.భర్త మరణానంతరం ప్రభుత్వ శాఖలో ఉద్యోగంలో చేరిన లక్ష్మి జీవితంలో అప్పటి నుంచి కష్టాలు వెంటాడుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.ఆర్థిక సహాయం పేరుతో ప్రారంభమైన వేధింపులుఅదే కార్యాలయంలో పనిచేస్తున్న ఓ సీనియర్ అసిస్టెంట్ తరచూ కుటుంబ అవసరాలు, ఆరోగ్య సమస్యలు చెప్పి డబ్బులు అడిగేవాడని మహిళ ఆరోపిస్తోంది. ఉద్యోగంలో కొత్తగా ఉండటంతో అధికార భయాన్ని చూపిస్తూ, విధుల్లో ఇబ్బందులు పెడతానని, మెమోలు ఇస్తానని బెదిరించడంతో తాను భయపడి సహాయం చేసినట్లు పేర్కొంది.మొదట బంగారు గొలుసు తాకట్టు పెట్టి రూ.50 వేల రూపాయలు ఇచ్చిన ఆమె, అనంతరం ఉంగరాలు, చెవి కమ్మలు, మంగళసూత్రం తదితర నగలను విడతల వారీగా తాకట్టు పెట్టి లక్షల రూపాయలు అందించినట్లు తెలిపింది.బంగారం మొత్తం తాకట్టు.. రూ.8 లక్షల భారంకాలక్రమేణా బంగారు ఆభరణాలపై తీసుకున్న రుణాలు, వడ్డీలు కలిపి సుమారు రూ.8 లక్షల వరకు అప్పు పెరిగిందని బాధితురాలు పేర్కొంది. ఫైనాన్స్ సంస్థల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు, పిల్లల అవసరాలు తీర్చలేని పరిస్థితులు తనను తీవ్ర మనోవేదనకు గురిచేశాయని తెలిపింది."బయట చూస్తే ప్రభుత్వ ఉద్యోగి.. ఇంటికి వస్తే పస్తులు ఉండాల్సిన పరిస్థితి" అంటూ ఆమె కన్నీటి పర్యంతమైంది.డబ్బులు అడిగితే బెదిరింపులుతనకు ఇవ్వాల్సిన డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుమార్లు కోరినా స్పందన రాలేదని, పైగా అవమానకరంగా మాట్లాడటంతో పాటు బెదిరింపులకు దిగాడని మహిళ ఆరోపించింది. కుటుంబ సభ్యులకు చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించాడని కూడా తెలిపింది.ఆత్మహత్య ఆలోచన వరకు వెళ్లిన పరిస్థితిఅప్పులు, వేధింపులు, ఆరోగ్య సమస్యలతో తీవ్ర మనోవేదనకు గురైన తాను ఒక దశలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నానని బాధితురాలు వెల్లడించింది. అయితే తన ఇద్దరు చిన్నారుల ముఖాలు గుర్తొచ్చి ఆ ఆలోచనను విరమించుకున్నట్లు చెప్పింది."నేను లేకపోతే నా పిల్లల పరిస్థితి ఏమవుతుంది.." అనే ఆలోచనే తనను


శ్రీ......నామ సంగిర......వారమునకు సరియైన దివి...... సంగిర 20
(డబ్బులు ఇచ్చిన వారి పేరు)
రోజున శ్రీ...... S/o......
చిరునామా...... గ్రామము...... గారికి
(డబ్బులు తీసుకున్న వారి పేరు)
శ్రీ...... S/o......
చిరునామా...... గ్రామము...... వ్రాసి/ వ్రాయించి
ఇచ్చిన ప్రామిసరి నోటు కారణము యేమనగా అక్కర నిమిత్తము తమ వద్ద ...గా తీసుకున్న నగదు
రూ॥......అక్షరాల...... రూపాయలను తీసుకుంటిని
ముట్టినవి. ఇట్టి రూపాయలకు వడ్డి నెలకు 100... చొప్పున జరిగిన దినములకు
అసలు మరియు వడ్డి తాము ఎప్పుడు అడుగుతే అప్పుడు మీకు గాని మీ ఆర్డరు పొందిన వారికి గాని
మొత్తం రూపాయలు చెల్లించి నా ప్రామిసరి నోటు నేను వాపసు తీసుకొందును. ఆ ప్రామిసరి నోటు నా
సమ్మతముగా వ్రాసి ఇచ్చినది నిజము
సాక్షులు : 1)
2)
జామీను
నేను...... S/o......
చిరునామా...... గ్రామము...... ఆ ప్రామిసరి నోటులో
తెలుపబడిన రూ॥......అప్పు తీసుకున్న వారు శ్రీ......
గారికి ఇవ్వని యెడల ఈ మొత్తము స్వంతముగా చెల్లించగలనని నా ఇష్ట పూర్వకముగా జామీను ఇచ్చుచున్నాను.
ఇందుకు నా సమ్మతముగా జామీను పత్రమున సంతకము పెట్టుచున్నాను.
దివి.
సాక్షులు : (1) (2)

బ్రతికించిందని ఆవేదన వ్యక్తం చేసింది.ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రంతరచూ తలనొప్పులు, కళ్లు తిరగడం, అస్వస్థత వంటి సమస్యలతో ప్రతి కొన్ని రోజులకోసారి ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని తెలిపింది. ప్రస్తుతం కూడా మందులపై ఆధారపడి జీవిస్తున్నట్లు పేర్కొంది.అధికారుల జోక్యానికి విజ్ఞప్తిఇద్దరు చిన్నారుల భవిష్యత్తు, తన కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం స్పందించాలని బాధితురాలు కోరుతోంది. జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది."నా పిల్లలకు భవిష్యత్తు ఉండాలి. మేము న్యాయం కోసం ఎదురు చూస్తున్నాం" అంటూ ఆమె కన్నీటి స్వరంతో చేసిన విజ్ఞప్తి ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.గమనిక: ఈ కథనంలో పేర్కొన్న ఆరోపణలు బాధితురాలి వాదనల ఆధారంగా మాత్రమే ప్రచురించబడుతున్నాయి.

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నియోజకవర్గంలోనే

# విలేకరిపై అధికార పార్టీ నేత బెదిరింపులు!

**అమరవాదిలో ప్రజా సమస్యను ప్రచురిస్తే కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త దాముక రమేష్ దౌర్జన్యం**

**మా వార్డుపై వార్త ఎట్లా రాస్తావు?అంటూ నాయకుల సమక్షంలోనే దూషణలు**

**రోడ్డు సమస్య అక్షర సత్యమన్న గ్రామస్తులు..**

**అధికారుల తక్షణ స్పందనకు డిమాండ్**



**మంచిర్యాల బ్యూరో మే 21 (ప్రజా ప్రతిభ)**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల అరాచకం కలకలం రేపుతోంది. ప్రజా సమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లే విలేకరులపై కాంగ్రెస్ నాయకులు కక్షసాధింపు చర్యలకు దిగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది గ్రామంలో నెలకొన్న సీసీ రోడ్డు ఇరువైపులా గుంతల సమస్యపై వార్త ప్రచురించినందుకు గాను.. రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ విలేఖరిపై స్థానిక కాంగ్రెస్ ఐదవ వార్డు కౌన్సిలర్ భర్త దాముక రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపులకు దిగారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని అమరవాది గ్రామంలో రెండు నెలల క్రితం సీసీ (సిమెంట్) రోడ్డు నిర్మించారు. అయితే, కాంట్రాక్టర్ గానీ, సంబంధిత మున్సిపల్ అధికారులు గానీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో రోడ్డు చాలా ఎత్తుగా మారి, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇచ్చే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో, కొందరు స్థానికులు తమ ఇళ్ల ముందు సొంత డబ్బులు వెచ్చించి కంకర పోయించుకున్నారు. ప్రజల ఆవేదనను గమనించిన విలేకరి ఈ ఇబ్బందులపై పత్రికలో కథనాన్ని ప్రచురించారు.

**నాయకుల సమక్షంలోనే దూషణలు..**

ఈ వార్తా కథనంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ భర్త దాముక రమేష్.. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద గల రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా అక్కడికి వచ్చిన విలేకరులపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. క్యాతనపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే విలేకరిని అడ్డుకుని.. "మా వార్డుపై వార్త ఎట్లా రాస్తావు?" అంటూ తీవ్ర పదజాలంతో దూషించి, బెదిరింపులకు దిగారు. ఇక్కడ వార్డు కౌన్సిలర్ దాముక శిరీష కాగా, ఆమె భర్త రమేష్ తానే కౌన్సిలర్ అన్నట్లుగా పెత్తనం చెలాయిస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో వాస్తవాలు పరిశీలించిన విలేకరులు:**

విలేకరిపై దుర్భాషలాడిన విషయం తెలుసుకున్న స్థానిక విలేకరుల బృందం గురువారం అమరవాది గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయి నిజా నిజాలను పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామస్తులను వివరణ కోరగా.. పత్రికలో వచ్చిన వార్త అక్షర సత్యమని వారు స్పష్టం చేశారు. రోడ్డు వేసి రెండు నెలలవుతున్నా చుట్టుపక్కల మట్టి వేయకపోవడం వల్ల రాత్రి వేళల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే విలేకరులను అధికార పార్టీ అండతో బెదిరించడం సరికాదని నాయకుల తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు.

**అధికారులు, మంత్రి స్పందించాలి:**



త్వరలోనే విద్యాసంస్థలు ప్రారంభం కానుండటంతో స్కూల్ బస్సులు, ఆటోల రాకపోకలు పెరిగి ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు వర్షాకాలం కూడా ముంచుకొస్తుండటంతో రోడ్డు ఇరువైపులా ఉన్న గుంతలు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందన్నారు. కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం సరికాదని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి, తక్షణమే సీసీ రోడ్డు ఇరువైపులా మట్టి నింపి ప్రమాదాలను నివారించాలని అమరవాది గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# కొత్తపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 21**


బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతిలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి సర్పంచ్ ప్రవీణ్ నాయక్,ఇతర కాంగ్రెస్ నాయకులు పులమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీని పరిచయం చేసి సమాచార సాంకేతిక పితామహుడిగా రాజీవ్ గాంధీ పేరు పొందారు అన్నారు.యువత రాజకీయాల్లో రాణించాలి అని, ఆయన ఆకాంక్షించారని,దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కర్,కారుపోతుల రామ్మూర్తి,గ్రామ పెద్దలు,యువకులు,పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి





మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలోని దీప్తి హాస్పిటల్, పొనుగోటి హాస్పిటల్, వెన్నెల హాస్పిటల్, వీరభద్ర హాస్పిటల్స్ ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల ప్రయోజనార్థం ప్రతి సేవకు సంబంధించిన రుసుములు,అందుబాటులో ఉన్న సౌకర్యాలను స్థానిక భాషతో పాటు ఆంగ్ల భాషలో కూడా స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బయోమెడికల్, పొల్యూషన్, దీ తదితర అవసరమైన లైసెన్సులను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని తెలిపారు.కన్సల్టెంట్ వైద్యుల జాబితాను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని అగ్నిమాపక శాఖ (112), పోలీస్ (100), అత్యవసర సేవలు (108) వంటి అత్యవసర మొబైల్ నంబర్లను సంస్థ ప్రాంగణంలో ప్రదర్శించాలని,సూచనల కోసం అవసరమైన సైన్ బోర్డులను ప్రదర్శించాలని,రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించనట్లయితే ఏ సమయంలోనైనా రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని అన్నారు.స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ -ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని,ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' మరియు ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని పేరుకొన్నారు.ఈ కార్యక్రమం లో ఇన్ చార్జ్ పి ఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

## ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్. మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్.






మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గురువారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన డిసిసి జిల్లా అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ , మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ ,దేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడని స్మరించుకున్నారు,ఉమా మురళి నాయక్ రాజీవ్ మాట్లాడుతూ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినం గా పాటిస్తున్న సందర్భంగా ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా, శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. "సమైక్యతే మన శక్తి – శాంతియుత భారతమే మన లక్ష్యం" అన్న దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని యువత రాజకీయలలో ముందు వుండాలని ఓటు హక్కు కల్పించడం రాజీవ్ గాంధీ అత్యంత గొప్ప నిర్ణయం,గ్రామీణఅభివృద్ధి కోసం పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం,పట్టణాలఅభివృద్ధి పురపాలక చట్టాలను రూపకల్పనచేయడం మహిళలకి 33 % రిజర్వేషన్ ఆలోచనను ముందుకు తీసుకురావడం వంటి సంస్కరణలుఆయన దూరదృష్టికి నిదర్శనం, సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహానుభావులు రాజీవ్ గాంధీ అని ఆయన సేవలని గుర్తించి వారికి భారతరత్న పురస్కారం ప్రధానం చేశారు.వారి ఆశయసాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం గా పని చేయాలని ఆకాంక్షించారు.భారతదేశంలో టెలివిజన్, టెలికమ్యూనికేషన్స్ విప్లవానికి, కంప్యూటరీకరణకు ఆద్యుడిగా గుర్తింపు పొందారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, యువతకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం పెంచారు.ఈ కార్యక్రమంలో రాజు గౌడ్ వెంకట్ నాయక్ లక్ష్మీనారాయణ ఖలీల్ గోనే శ్యామ్ సుభాష్ సీతారాములు చెన్నూరు విజయలక్ష్మి లక్ష్మి పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నిక

## అజ్మీర వేణు, కేదాసు రమేష్





మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ప్రజానాట్యమండలి మహబూబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అజ్మీర వేణు కేదాసు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా 23వ మందితో నూతన కౌన్సిల్ ఏర్పాటు,మహబూబాబాద్ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా కట్లోజు పాండురంగ చారి అధ్యక్షులు అజ్మీర వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాస్ రమేష్ సహ కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు మరో సహాయ కార్యదర్శి పసునూరి జంపన్న వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నమల్ల రవీందర్ ఉపాధ్యక్షులు కొంపెల్లి శ్రీరాములు, కోశాధికారి పులి యాకయ్య పిడుగు రామ్మూర్తి సుధాకర్ సారీహరన్ వీరన్న చెట్టబోయిన యాకన్న పద్మ అలీమా కేదాస్ కీర్తన వీరవెల్లి రవి సాంబలక్ష్మి వెంకటమ్మ సరిత వెలుగు శ్రావణ్ లాదల్ల వెంకటేశ్వర్లు నియమించబడ్డారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు కాకతీయ కాలనీకి చెందిన అజ్మీర వేణు గత 20 ఏళ్లుగా సిపిఐ మరియు ప్రజానాట్యమండలి ఉద్యమంలో పనిచేస్తున్నారు ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు కన్నన్న కాలనీకి చెందిన కేదాసు రమేష్ అనేక ఏళ్లుగా పార్టీ ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ధూంధాం కార్యక్రమాలు తన గలం ద్వారా ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన,ఈ సందర్భంగా అజ్మీర వేణు కే దాసు రమేష్ లు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక సెల్ ఏ ఎన్ సి హెల్ప్ డెస్క్

## పర్యవేక్షించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్.





మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఏ ఎన్ సి హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు.ఈ హెల్ప్ డెస్క్ ను ఉద్దేశించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పి హెచ్ సి నుండి 3 మరియు నాలుగవ చెకప్లకు ఆశాలు గర్భిణీ స్త్రీలను తీసుకువచ్చి వారికి పరీక్షలు నిర్వహించి మరల తీసుకువెళ్లాలి అని కోరినారు అలాగే ఐదవ నెలలో టిఫ స్కాన్ పరీక్ష చేయించాలి. ఈ పరీక్ష వలన బిడ్డ యొక్క ఎదుగుదల ఏవైనా లోపాలున్నచో డాక్టర్లు గుర్తిస్తారు వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి మందులను అందజేస్తారు ఏమైనా ఇబ్బందులు ఉంటే మరల కూడా పరీక్షలు చేస్తారు కావున గర్భిణీ స్త్రీలు ఉపయోగించుకోవాలని కోరినారు.మరల డెలివరీ కూడా గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకువచ్చి నార్మల్ డెలివరీచేయించాలి అని వారుకోరినారు.దీనివలన జిల్లాలోని గర్భిణీ స్త్రీలందరికీ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. సుదూర ప్రాంతాల వారికి కూడా ఉపయోగపడుతుందని డెలివరీ అయిన తర్వాత 104 వెహికల్ ద్వారా ఇంటికి పంపించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సక్సేన ఏఎన్ఎంలు హేమలత లీలావతి శ్రీలత అరుణ రజిత వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ దర్బార్ నిర్వహించిన

## జిల్లా ఎస్పీ డా.శబరీష్





మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందితో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు సోములు, భాస్కర్, అనిల్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐలు,ఏఆర్ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీ బందోబస్తు విధులు, ఎన్నికల డ్యూటీలు, ప్రజా భద్రత విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగల సమయంలో నిర్వహించే బందోబస్తు వంటి కీలక బాధ్యతలను ఏఆర్ సిబ్బంది సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఇదే క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు కొనసాగించాలని సూచించారు.పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా ప్రతి పోలీస్ సిబ్బంది నిజాయితీతో పనిచేయాలని, శాఖలో అవినీతికి ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా రాజీ ఉండదని హెచ్చరించారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మార్గదర్శకాల మేరకు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాలకు సంబంధించిన అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని సూచించారు.సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. వేసవి కాలంలో విధులు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని,తగినంత నీరు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని, కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొంటూ, శాఖ ప్రతిష్టను పెంచే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## పట్టణంలో ట్రాఫిక్
# సిగ్నల్ పాయింట్లను ప్రారంభించిన
### జిల్లా ఎస్పీ డా.శబరీష్





మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ మదర్ థెరిస్సా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ప్రారంభించారు.పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ సిగ్నల్ వ్యవస్థను అమలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద వాహనాలను ఆపడం, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగించడం,ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ రఘునందన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్ ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్చార్జ్
## గందసిరి వేణు

మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)



తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లాలకు తెలంగాణ రక్షణ సేన పార్టీ (టిఆర్ఎస్) స్టేట్, డిస్ట్రిక్ట్ ఇన్ ఛార్జీలను నియమించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్ ఛార్జీల నియామకంలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ బాధ్యతలు నాకు అప్పగించడం కల్వకుంట్ల కవిత కి ధన్యవాదాలు తెలుపుతూ వేణు మాట్లాడుతూ ఈ బాధ్యతలు నాకు పెరిగాయని పార్టీ పట్ల కష్టపడి పార్టీ కోసం పనిచేస్తానని కవితమ్మా పార్టీ కోసం ఎ నిర్ణయం తీసుకున్న కష్ట పడి పార్టీ కోసం పనిచేస్తానని తెలంగాణ రాష్ట్రం లో రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేనను అధికార పార్టీలో ఉంచేందుకు మా వంతు పాత్ర ఉంటుందని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఉన్నామని తెలిపారు.నెల రోజుల పాటు నిర్వహించే టీఆర్ఎస్ జెండా పండుగ ను ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు విజయవంతం చేయాలని కోరారు.

# పైప్ లైన్ లీకేజీ పై శాశ్వత పరిష్కారం చేపట్టాలి..
### వారంలోపు సమస్య పరిష్కారం కావాలి..
### గంజ్ కమాన్ వద్ద డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి..
### కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే ధన్ పాల్...

నిజామాబాద్, బ్యూరో మే 21( ప్రజా ప్రతిభ)

మిర్చి కాంపౌండ్ కు వెళ్లే దారిలో మంచినీటి పైప్ లైన్ లీకేజీ పై శాశ్వత పరిష్కారం చేపట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. నగరంలోని మార్వాడి గల్లీ, మిర్చి కాంపౌండ్ వద్ద లీకైన పైప్ లైన్ ను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత మూడు రోజులుగా మంచినీటి పైప్ లైన్ లీకేజీకి గురైందని, దీంతో మురికి నీరు కలుషితమై నల్లాల్లోకి వస్తున్నాయన్నారు. మూడు రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్పందించకపోవడం తగదన్నారు. ఏళ్లుగా ఉన్న పాత లైన్ ను సర్వే చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలన్నారు. నూతన పైప్ లైన్ వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సైతం కార్పొరేటర్లకు, ప్రజలకు జవాబుదారులుగా ఉండాలన్నారు. అలాగే మిర్చి కాంపౌండ్ లో చేతిపంపులను





మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ప్రధానంగా గంజ్ కమాన్ వద్ద గత కొన్ని రోజులుగా నెలకొన్న డ్రైనేజీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఎమ్మెల్యే చెప్పారు. టెండర్లు పూర్తయిన పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్టులో వేయాలన్నారు. వచ్చే మూడు రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ బంటు ప్రీతి ప్రవీణ్, కార్పొరేషన్ ఏఈ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# భారతీయ జనరిక్ ఫార్మసీని ప్రారంభించిన
## డిసిసి అధ్యక్షురాలు మున్సిపల్ చైర్మన్






మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా భారతీయ జనరేక్ ఫార్మసీని రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్,మహబూబాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్.ఈ సందర్భంగా ఉమా మురళి నాయక మాట్లాడుతూ మానుకోట జిల్లా వెనుకబడిన జిల్లా కావడంతో అన్ని రంగాలలో ముందు ఉండాలి అనే ఉద్దేశంతోనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గుగులోత్ రామన్న సరిత ఆధ్వర్యంలో జనరిక్ ఫార్మాసిని అతి తక్కువ ధరల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వినియోగదారులు నాణ్యమైన మందులు అందించి వారి మన్ననలు పొందాలని మెడికల్ షాప్ నిర్వాహకులు రామన్న సరిత కి సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకులు రామన్న మాట్లాడుతూ పలు ఫార్మాసిక్ కంపెనీలలో 10 సంవత్సరాల అపూర్వ అనుభవం ఉన్నదని తమ మెడికల్ షాప్ లో ప్రతి మెడిసిన్ కొనుగోలు పై 30 నుంచి 80% వరకు తక్కువ రేటుకే అమ్మడం మా ప్రత్యేకత, మీరు జనరిక్ కాకుండా వేరే షాపులలో మందులు కొని మోసపోవద్దు అని ప్రజలను కోరారు.ఈ మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్, మెడికల్ నిర్వాహకులు రామన్న, సరిత, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని షాపును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మొదటి గిరాకీ చేయాలనే ఉద్దేశంతోనే ఉమా మురళి నాయక్, చైర్మన్ జ్యోతి ఇరువురు మొదటి బోని చేసి షాప్ నందు మొదటి గిరాకీ చేశారు.

# ప్రవేట్ పాఠశాల అసోసియేషన్ ఆర్థిక సహాయం
### ప్రైవేట్ టీచర్ కి అండగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్

మహబూబాబాద్ మే 21 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల కృష్ణ వేణి టెక్నో స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న బాలినే కవిత టీచర్ భర్త బాలినే ప్రమోద్,ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ కు చికిత్స పొందుతూ హఠాత్తుగా మరణించగా, ఆ కుటుంబానికి మహబూబాబాద్ జిల్లా ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. గురువారం రోజు ఆమెకు రూ.23,550/- ఆర్థిక సహాయాన్ని అందచేసినారు. ఆ టీచర్ కుటుంబ ఆర్థిక పరిస్థితినీ గుర్తించిన అసోసియేషన్ బాధ్యులు సభ్యులు కవిత కుటుంబాన్ని పరామర్శించి ఆత్మస్థైర్యం కల్పించారు. ఆ సందర్భంగా నిస్సహాయత,నిస్పృహ కు లోనుకావద్దని, పరిస్తితులను ధైర్యముగా ఎదుర్కోవాలని ,సంఘము ఎప్పుడూ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని అన్నారు. సహచరుల మధ్య ఐక్యత, మానవత దృక్పథం వల్లనే ఈ సహకారం సాధ్యమైనదనితెలిపినారు.ఈ కార్యక్రమంలో చేపూరి రవి సుధాకర్ రాంబాబు ప్రవీణ్ తో పాటు మైనారిటీ స్కూల్ టీచర్ ఇమాముద్దిన్ మహమ్మద్ పాల్గొన్నారు.



## ఓటు హక్కు అందరికీ దక్కాలి..
# తప్పుల్లేని ఓటర్ జాబితాయే లక్ష్యం

### - ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి
### - అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి
### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, మే 21 (ప్రజా ప్రతిభ):

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితాను పరిశీలించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు తక్షణమే అన్ని నియోజకవర్గాలలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన వివిధ దశల షెడ్యూల్ వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి తహసిల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి
# కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి, మే 21 (ప్రజా ప్రతిభ):

నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అభివృద్ధి, రైతు, తాగునీరు, రోడ్లు, భవనాలు, విద్య, విద్యుత్ తదితర అంశాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

### ప్రధాన డిమాండ్లు - సూచనలు

ఎస్డిఎఫ్ కింద రూ.5 కోట్లతో నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల లేఖను కలెక్టర్‌కు సమర్పించారు. మాజీ సర్పంచులకు సంబంధించిన 15వ ఫైనాన్స్ నిధులను వెంటనే గ్రామపంచాయతీలకు సమాన ప్రాధాన్యతతో విడుదల చేయాలని కోరారు. జొన్నలు, మక్కలు, శనిగల కొనుగోళ్లు నిలిచిపోయాయని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, నిర్లక్ష్యం కొనసాగితే అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. గన్నీ బ్యాగుల సరఫరా ఆలస్యం, లారీల కొరతపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చేర్లగోపులారం, ముబారక్‌పూర్-ఏ గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ముబారక్‌పూర్-ఏ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు మోరం రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎమ్మెల్యే కోటా కింద మంత్రి సూచించిన విధంగా 40 శాతం మంజూరు ఇవ్వాలని కోరగా, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన సదాశివపేట ఎంపీపీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నర్సింగ్ కాలేజీలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తే వెంటనే వినియోగంలోకి వస్తుందని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎన్.హెచ్.ఏ.ఐ రోడ్డు పనులను వేగవంతం చేయాలని సూచించారు. హెచ్ ఎం డి ఏ ఆధ్వర్యంలో సంగారెడ్డి బైపాస్ వద్ద చేపడుతున్న 80 ఫీట్ల రోడ్డు అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రెండు పట్టణాలకు ఎస్ డి ఎఫ్ నిధుల మంజూరు, సంగారెడ్డి పట్టణంలో టీ యూ ఎఫ్ ఐ డి సీ నిధుల విడుదల అంశాలపై చర్చించారు. మునిదేవునిపల్లి గ్రామ అవసరాల కోసం 20 ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. సదాశివపేట, సంగారెడ్డి, రాజంపేట, పెద్దాపూర్, అరుట్ల ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. 2026-27 సంవత్సరానికి రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంది మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో ఎం పీ యూ పీ ఎస్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి కేటాయించాలని కోరారు. సంగారెడ్డి, సదాశివపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సంగారెడ్డిలో మినీ హజ్ హౌస్ పూర్తి పనులకు అదనపు నిధులు విడుదల చేయాలని, అమృత్ పథకం పనులను వేగవంతం చేయాలని కోరారు. కంది మండలంలో కొత్త ఎం పీపీ భవనానికి రూ.2 కోట్ల మంజూరు రద్దయిన నేపథ్యంలో, ఎస్ డి ఎఫ్,టీ యూ ఎఫ్ ఐ డి సీ, ఎం ఆర్ ఆర్, గ్రాంట్ పనులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. బేగంపేట్ గ్రామంలో గ్రామకంఠం భూములపై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంద్రకరణ్, కంది, అరుట్ల, ఫసల్వాడి ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు కేటాయించాల్సిన 600 గజాల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. సంగారెడ్డి -- మదీనగూడ ఎన్ హెచ్ ఏ ఐ రహదారి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నేటి యువతకు ఆదర్శం రాజీవ్ గాంధీ

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానికీ నివాళులు

**నిజామాబాద్, బ్యూరో మే 21( ప్రజా ప్రతిభ)**

భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వినాయక నగర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నగేష్ రెడ్డి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఉగ్రవాదుల చేతిలో మరణించిన తర్వాత 1984 రాజీవ్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశంలో పెను మార్పులు తీసుకురావడం జరిగిందని, మహాత్మా గాంధీ ఆశయం మేరకు గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కొరకు నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు వచ్చే విధంగా 73, 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ హోదా కల్పించారనీ, అదేవిధంగా 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశంలోని యువకులకు ఓటు హక్కును పొందే వయసు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కు తగ్గించారన్నారు. దీని వల్ల దేశంలోని యువతకు ప్రత్యక్ష రాజకీయాల్లో భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించిందని ఇది రాజీవ్ గాంధీ ఆలోచన విధానానికి నిదర్శనమని ఆయన అన్నారు. టెలి కమ్యూనికేషన్ రంగాన్ని అభివృద్ధి చేశాడని,దేశంలో జపాన్ టెక్నాలజీతో మారుతి నానో కార్ ను ప్రవేశపెట్టింది రాజీవ్ గాంధీ ప్రోత్బలంతోనేనని అన్నారు. 1991లో తమిళనాడులోని పెరంబదూరులో తీవ్రవాదులు రాజీవ్ గాంధీని చంపడం జరిగిందని, ఆయనను హతమార్చిన రోజును ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు.ఆయన చేసిన సేవలను ఆశయాలను దేశ ప్రజలు ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబమని, రాజీవ్ గాంధీ సేవలను దేశ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నటికి మర్చిపోలేరన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని, రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు.కచ్చితంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని నగేష్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. 40 సంవత్సరాల చిన్న వయస్సులోనే దేశ ప్రధానిగా ఎన్నికై యువతను 21వ శతాబ్దం వైపు నడిపించిన గొప్ప మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్,మేయర్ ఉమారాణి, పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవత్సలం,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తారా చాంద్, ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,నగర కాంగ్రెస్ కోశాధికారి సకినాల శివ ప్రసాద్,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్, పోలాఉష,అపర్ణ,స్వప్న, అదే ప్రవీణ్, రాజ్ గగన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం ఎత్తివేతకు అంగీకారం

## కలెక్టర్ చొరవతో కుదిరిన సయోధ్య
## రాష్ట్రంలోనే తొలిసారిగా సర్పంచ్ లు, ట్రాన్స్ జెండర్లతో సమావేశం







**నిజామాబాద్, బ్యూరో మే 21(ప్రజా ప్రతిభ)**

నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలలో ఇటీవల ట్రాన్స్ జెండర్ల రాకపై గ్రామ కమిటీలు నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం విషయమై జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి మానవతా దృక్పథంతో స్పందిస్తూ సమస్యకు పరిష్కారం చూపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ట్రాన్స్ జెండర్లు, గ్రామ సర్పంచ్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సిరికొండ మండలం మైలారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనతో పాటు మరికొన్ని గ్రామాల్లో జరిగిన ఉదంతాలపై ఎంతో సంయమనంతో కలెక్టర్ ఇరు వర్గాల వాదనలు విన్నారు. వివాహాది శుభకార్యాలు, గృహ ప్రవేశాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు వంటి సమయాలలో ట్రాన్స్ జెండర్లు గ్రామాల్లోకి వచ్చి బలవంతంగా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే అనుచిత ప్రవర్తనతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల సర్పంచ్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ట్రాన్స్ జెండర్ల వేషధారణలో కొంతమంది నకిలీలు సైతం వస్తున్నారని, వారి వల్ల మరింతగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. అందువల్లే గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ బహిష్కరణ నిర్ణయాల వల్ల తాము గ్రామాలకు వెళ్లలేకపోతున్నామని, తమ గౌరవానికి భంగం కలుగుతోందని, జీవనోపాధి కోల్పోయామని ట్రాన్స్ జెండర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేషధారణలో కొంతమంది నకిలీలు వ్యవహరిస్తున్న అసంబద్ధ వైఖరి కారణంగా తమపై ఆంక్షలు విధించడం భావ్యం కాదని ఆవేదన వెలిబుచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సయోధ్య కుదిర్చారు. నకిలీల బెడదను నివారించేందుకు అర్హత కలిగిన వాస్తవంగా ట్రాన్స్ జెండర్లు అయిన వారికి సమగ్ర నిర్ధారణ చేసి జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ ఐ.డీల ద్వారా నకిలీలను సులభంగా గుర్తిస్తూ, వారి బెడదను నివారించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ట్రాన్స్ జెండర్లు గ్రామాలకు వెళ్లినప్పుడు బలవంతపు వసూళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని, ఇష్టపూర్వకంగా ఇచ్చినది తీసుకోవాలని ట్రాన్స్ జెండర్లకు హితవు పలికారు. సమాజంలో అనేక మంది ట్రాన్స్ జెండర్లను శివాసత్తులుగా కొలుస్తూ, తమకు తోచిన మేరకు డబ్బులు ఇస్తుంటారని, ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని హితవు పలికారు. ఇకపై ఎక్కడ కూడా బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు. ఇందుకు ట్రాన్స్ జెండర్లు అంగీకరిస్తూ, ఇకపై తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామాలలో వారి రాకపై నిషేధం విధిస్తూ ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించి, ఆంక్షలను ఎత్తివేసేందుకు గ్రామ సర్పంచ్ లు అంగీకారం ప్రకటించారు. ఎంతో సున్నితమైన సమస్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ చూపి తనదైన శైలిలో పరిష్కరించడం పట్ల ట్రాన్స్ జెండర్లు, సర్పంచ్లు జిల్లా పాలనాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, డీ.డబ్ల్యూ.ఓ పద్మ, ఏ.ఓ రాజబాబు, డీఎల్పీఓలు, ట్రాన్స్ జెండర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ముందే నకిలీ విత్తనాల మాఫియాపై కఠిన చర్యలు అవసరం

## ప్రత్యేక సీడ్ టాస్క్ ఫోర్స్ బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలి
## ఎన్.హెచ్.ఆర్.సి.ములుగు మండల అధ్యక్షుడు వీరమల్ల రామన్న

**ములుగు జిల్లా/మే 21:(ప్రజా ప్రతిభ)**



ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండలంలో గతంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలను సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన రైతుల బాధలను గుర్తు చేస్తూ, రాబోయే ఖరీఫ్ సీజన్‌లో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని ఎన్.హెచ్.ఆర్.సి ములుగు మండల అధ్యక్షుడు వీరమల్ల రామన్న డిమాండ్ చేశారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు, అనుమతి లేని గడ్డి మందులను విక్రయిస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న అక్రమ వ్యాపారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక సీడ్ టాస్క్ ఫోర్స్ బృందాలను తక్షణమే ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు, ఫర్టిలైజర్ డీలర్లు, విత్తన విక్రయ వ్యాపారులతో అత్యవసర సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల విక్రయాలపై కఠిన హెచ్చరికలు జారీ చేయాలని పేర్కొన్నారు.ముఖ్యంగా రాత్రివేళల్లో గ్రామాల్లో సంచరిస్తూ క్లాత్ సంచుల్లో విత్తనాలు విక్రయిస్తూ రైతుల నుంచి ముందస్తు డబ్బులు వసూలు చేసే అక్రమ వ్యాపారులపై ప్రత్యేక నిఘా అవసరమని ఆయన అన్నారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా విత్తనాలు అమ్మే వ్యక్తుల వివరాలను వెంటనే పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని డీలర్లతో పాటు రైతులకు కూడా సూచించారు. రైతులు ఎలాంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండి, లైసెన్స్ లేని వ్యక్తుల వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా జాగ్రత్త పడాలని కోరారు. అదేవిధంగా అనుమతి లేని, నిషేధిత గడ్డి మందుల విక్రయాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గడ్డి మందులు కొనుగోలు చేసేందుకు వచ్చే వ్యక్తుల భూమి పత్రాలు పరిశీలించి వారు నిజమైన రైతులేనా అనే అంశాన్ని నిర్ధారించిన తర్వాతే విక్రయాలు జరగాలని సూచించారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన మందులను మాత్రమే విక్రయించేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని పేర్కొన్నారు.

ఇక ఎరువుల అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించడం, బ్లాక్ మార్కెటింగ్ వంటి చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి వాటి బిల్లులను పంట కాలం ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేయడం వల్ల పంట నష్టపోవడమే కాకుండా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి విత్తనాలు కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. రైతుల భవిష్యత్తు, వ్యవసాయ రంగ పరిరక్షణ దృష్ట్యా అధికారులు కఠిన చర్యలు చేపట్టి నకిలీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం దృష్టి పెట్టాలని వారు కోరారు.





## ఇందిరా మహిళా శక్తి భవనం తుది దశ పనులను పరిశీలించిన కలెక్టర్






**నిజామాబాద్, బ్యూరో మే 21(ప్రజా ప్రతిభ)**

నిజామాబాద్ నగరంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన సముదాయంను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను, వాటి నాణ్యతను పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయించాలని, జూన్ 02వ తేదీ లోపు భవన సముదాయాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సూచించారు. తుది దశ పనులను కూడా నాణ్యతతో పూర్తి చేయించి, సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం దోహదపడనున్నందున ఎలాంటి సౌకర్యాలకు తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓసాయన్న, జిల్లా పంచాయతీరాజ్ అధికారి బావయ్య, ఈ.ఈ వీరానంద్, మెప్మా ఏపీడీ మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## నేడు ఐ.డీ.ఓ సీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం



**నిజామాబాద్, బ్యూరో మే 21 (ప్రజా ప్రతిభ)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా పాలన సభలను విజయవంతంగా నిర్వహించగా, జిల్లా స్థాయి సమావేశాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గ నిర్దేశంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.00 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండగా, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కానున్నారు. తుది ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి గీత క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా బ్యూ రో , మే 21, ప్రజా ప్రతిభ**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం 22వ తేదీ లీల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



**కాటుక కళ్లతో కుర్రకారుకు మత్తెక్కించిన బ్యూటీ**

**టాకీస్:** సినీ తారలు ఒకవైపు తమ అందాలతో సోషల్ మీడియాలో సందడి చేస్తూనే, మరోవైపు తమ సినిమా ప్రమోషన్లను కూడా అదే వేదికగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గ్లామర్ ఫోటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటున్న హీరోయిన్లలో నభా నటేష్ పేరు ముందువరుసలో ఉంటుంది.

అందం, అభినయం, చలాకీతనంతో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నభా నటేష్.. ఇటీవల సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా కనిపిస్తోంది. రోజుకొక స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో దర్శనమిస్తూ తన ఫ్యాషన్ సెన్స్‌తో పాటు గ్లామర్‌తోనూ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

తాజాగా ఆరెంజ్ కలర్ లెహంగా ధరించి చేసిన ఫోటోషూట్‌తో మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ రూపొందించిన ఈ లెహంగా ఆమె అందాన్ని మరింత హైలైట్ చేసింది. స్టైలిస్ట్

## లెహంగా లుక్కులో నభా నటేష్ మెస్మరైజ్..

మనోజ్ఞ గొల్లపూడి ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఈ లుక్‌లో నభా మరింత ఆకర్షణీయంగా కనిపించింది.

ప్రముఖ ఫోటోగ్రాఫర్ సందీప్ కెమెరాలో బంధించిన ఈ చిత్రాల్లో నభా నటేష్ హెవీ బ్యాంగిల్స్, అందమైన చెవి దిద్దులు, సింపుల్ నెక్ చోకర్‌తో ట్రెడిషనల్ అండ్ మోడ్రన్ లుక్‌ను అద్భుతంగా మిళితం చేసింది. ముఖ్యంగా ఆమె కాటుక కళ్ళు, చిరునవ్వు అభిమానులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

ఈ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్న నభా.. "పురాణం.. అద్భుతాలతో నిండిన కథ" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ప్రస్తుతం ఈ లెహంగా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు కామెంట్లతో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "అందాల రాశి", "లెహంగా క్వీన్", "ట్రెడిషనల్ లుక్‌లో అదిరిపోయావ్" అంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు.

# వైభవంగా ప్రారంభమైన 'మెగా 158'

- ఒకే ఫ్రేమ్‌లో మెగా బ్రదర్స్ సందడి
- ముహూర్తపు దృశ్యానికి క్లాప్ కొట్టిన పవన్ కళ్యాణ్
- చిరంజీవి, పవన్, నాగబాబు కలిసి కనిపించడంతో అభిమానుల ఆనందం




**టాకీస్:** ఒకే ఫ్రేమ్‌లో మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మెగా బ్రదర్ నాగబాబు నవ్వుతూ ముచ్చటిస్తూ కనిపించిన అపురూప దృశ్యం ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తోంది. దీనికి చిరంజీవి కొత్త సినిమా పూజా కార్యక్రమం వేదికైంది. ముగ్గురు అన్నదమ్ములు ఇలా ఒకే చోట కలవడంతో మెగా అభిమానులు పండగ చేసుకుంటున్నారు.

### మెగా 158 ప్రారంభం

మాస్ డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో 'మెగా 158' సినిమా పూజా కార్యక్రమాలతో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, ప్రియమణి, అనస్వర రాజన్, అనురాగ్ కశ్యప్, బండ్ల గణేశ్ లాంటి తారాగణం నటిస్తున్నారు.

### పవన్ క్లాప్..

కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ మూవీ ముహూర్తపు షాట్‌కు పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. మెగా బ్రదర్స్ ముగ్గురూ కలిసి ముచ్చటించిన హ్యాపీ మూమెంట్స్ నెట్టింట ట్రెండింగ్‌గా మారాయి. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ఎస్ థమన్ స్వరాలు అందిస్తున్నారు.



- వైట్ డ్రెస్‌లో వయ్యారాల విందు
- కాటుక కళ్లతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు

## ఓరచూపుతోనే మటాష్..

- రితికా అందాలకు నెటిజన్లు ఫిదా

**టాకీస్:** రితికా నాయక్ మరోసారి తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. మిరాయ్ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు గ్లామర్ ఫోటోషూట్‌లతో నెటిజన్లను ఫిదా చేస్తోంది.

తాజాగా వైట్ కార్సెట్ డ్రెస్‌లో సోఫాపై హుందాగా కూర్చొని రితికా ఇచ్చిన ఫోజులు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. ఆమె చూపుల్లోని ఆకర్షణ, చిరునవ్వులోని మాధుర్యం, స్టైలిష్ లుక్ కలిసి ఫోటోలకు ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చాయి.

ముఖ్యంగా కాటుక కళ్లతో విసిరిన ఓరచూపు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. "ఒక్క చూపుతోనే మతిపోగొట్టేసింది", "అందానికి కొత్త నిర్వచనం రితికా", "సింపుల్ లుక్‌లోనే సెన్సేషన్" అంటూ అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

సాంప్రదాయ అందానికి ఆధునిక గ్లామర్‌ను జోడిస్తూ రితికా నాయక్ చేసిన ఈ ఫోటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి లక్షలాది మంది దృష్టిని ఆకర్షిస్తోంది. "ఓరచూపుతోనే మటాష్" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



## ఐటీ, ఫైనాన్షియల్ షేర్ల ఒత్తిడి..

### ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

- స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- ప్రధాన సూచీలు బలహీనపడినా లాభపడిన స్మాల్‌క్యాప్స్
- రియల్టీ, సిమెంట్ రంగాలకు కొనుగోళ్ల మద్దతు
- ఆర్బీఐ పాలసీ, అంతర్జాతీయ పరిణామాలపై ఇన్వెస్టర్ల దృష్టి

**ముంబై:** భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 135.03 పాయింట్లు నష్టపోయి 75,183.36 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కేవలం 4.3 పాయింట్లు క్షీణించి 23,654.7 వద్ద ముగిసింది.

సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధాన నష్టాల్లో నిలిచాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.04 శాతం నష్టపోగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.63 శాతం లాభపడి మెరుగైన ప్రదర్శన కనబరిచింది.రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు అత్యధికంగా క్షీణించాయి. మరోవైపు, రియల్టీ, సిమెంట్ రంగాలు మార్కెట్‌ను అధిగమించి రాణించాయి. ముఖ్యంగా నిఫ్టీ సిమెంట్ ఇండెక్స్ 2 శాతానికి పైగా లాభపడటం గమనార్హం.

టెక్నికల్ అవుట్‌లుక్‌పై విశ్లేషకులు స్పందిస్తూ, నిఫ్టీకి 23,700, ఆ తర్వాత 23,800 వద్ద తక్షణ నిరోధం ఎదురవుతోందని తెలిపారు. ఈ స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. దిగువన, 23,500 -23,600 స్థాయిలు కీలక మద్దతు జోన్‌గా కొనసాగుతాయని, దాని కింద 23,300 వద్ద బలమైన మద్దతు ఉందని నిపుణులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మార్కెట్ గమనాన్ని ఆర్బీఐ జూన్ పాలసీ నిర్ణయం, అమెరికా-ఇరాన్ చర్చల పురోగతి, కీలక వృద్ధి గణాంకాలు, రూపాయి స్థిరత్వం వంటి అంశాలు నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. రూపాయి విలువ 96.15 వద్దకు బలపడి కోలుకుంది. ఇండియా విక్స్ 3.5 శాతం తగ్గి 17.80 స్థాయికి చేరడం బుల్స్‌కు కొంత ఊరటనిచ్చే అంశం.

# నా కెరీర్ ముగించడానికి అతడు అన్ని ప్రయత్నాలు చేశాడు



- మాజీ బీఏఐ చీఫ్ వీకే వర్మపై జ్వాలా గుత్తా సంచలన ఆరోపణలు
- కామన్వెల్త్ గోల్డ్ గెలిచినా తనను అభినందించలేదని ఆవేదన
- సరైన మద్దతు లభించి ఉంటే వరల్డ్ నెం.1 అయ్యేదాన్నని వెల్లడి
- రెండుసార్లు జట్టు నుంచి అకారణంగా తొలగించారని ఆరోపణ
- నీరజ్ చోప్రాకు లభించినట్టు ప్రోత్సాహం ఉండాలన్న గుత్తా జ్వాల

హైదరాబాద్: భారత మాజీ బ్యాడ్మింటన్ స్టార్ జ్వాలా గుత్తా తన కెరీర్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది. సరైన మద్దతు లభించి, వివాదాలకు దూరంగా ఉండుంటే తాను ప్రపంచ నంబర్ వన్ అయ్యేదాన్నని ఆమె అభిప్రాయపడింది. అప్పటి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) అధ్యక్షుడు వీకే వర్మ, ఇతర కోచ్‌లు తన కెరీర్‌ను దెబ్బతీయాలని చూశారని ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది.

2010 కామన్వెల్త్ గేమ్స్‌లో జరిగిన ఓ ఘటనను ఆమె గుర్తుచేసుకుంది. ఆ టోర్నీలో తాను, అశ్విని పొన్నప్ప డబుల్స్ స్వర్ణం గెలిచిన తర్వాత సైనా నెహ్వాల్ సింగిల్స్‌లో స్వర్ణం సాధించిందని తెలిపింది. "మేం స్వర్ణం గెలిచినప్పుడు వీకే వర్మ పట్టించుకోలేదు. కానీ, రెండు గంటల తర్వాత సైనా గెలవగానే అతడు కోర్టులోకి పరుగెత్తుకెళ్లి సంబరాలు చేసుకున్నాడు. మా స్వర్ణం తక్కువేమీ కాదు కదా? అని ఆనాడే ప్రశ్నించాను" అని జ్వాలా వివరించింది.

వీకే వర్మ తన కెరీర్‌ను ముగించేందుకు తీవ్రంగా ప్రయత్నించాడని జ్వాలా ఆరోపించింది. "2006లో ఎలాంటి కారణం చెప్పకుండా నన్ను జట్టు నుంచి తొలగించారు. మళ్లీ రియో ఒలింపిక్స్ తర్వాత కూడా అదే పునరావృతమైంది. ఆ తర్వాత పోరాడి ప్రయోజనం ఏముందనిపించింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఏ క్రీడాకారుడూ వివాదాలు కోరుకోడని, కానీ తన హక్కుల కోసం పోరాడాల్సి వచ్చిందని ఆమె పేర్కొంది.

ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా దీనికి సరైన ఉదాహరణ అని, ఒక ప్రపంచ ఛాంపియన్‌ను తయారు చేయడానికి ఎంత వ్యక్తిగత శ్రద్ధ, పెట్టుబడి అవసరమో అతన్ని చూస్తే తెలుస్తుందని జ్వాల వెల్లడించింది. "ఎలాంటి ఆర్థిక మద్దతు, స్పాన్సర్‌షిప్ లేకుండానే నేను వరల్డ్ నంబర్ 5కి చేరుకున్నాను. అదే మద్దతు ఉండి ఉంటే నంబర్ వన్ అయ్యేదాన్ని" అని జ్వాలా తెలిపింది. క్రీడా వ్యవస్థలో మార్పు రావాలని, నేటి క్రీడారంగంలో రాజకీయ పలుకుబడి ఉన్నవారి మాటే నెగ్గుతోందని ఆమె వ్యాఖ్యానించింది.

# చెన్నై ఢమాల్

- ఐపీఎల్ నుంచి అవుట్
- వెన్నువిరిచిన సిరాజ్, రషీద్
- క్వాలిఫయర్-1కు గుజరాత్?
- సుదర్శన్, గిల్, బట్లర్ అర్ధ శతకాలు

**అహ్మదాబాద్:** ఐపీఎల్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్ అవుట్ కాగా.. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన గుజరాత్ టైటాన్స్ క్వాలిఫయర్-1 బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకుంది. మిణుకుమిణుకుమంటున్న ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా నిలబెట్టుకోవాలంటే తప్పనిసరిగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో చెన్నై 89 పరుగుల తేడాతో గుజరాత్ చేతిలో చిత్తుగా ఓడింది. తొలుత టైటాన్స్ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. సాయి సుదర్శన్ (53 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84), శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 64), బట్లర్ (27 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 57 నాటౌట్) అర్ధ శతకాలు సాధించారు. ముకేశ్, స్పెన్సర్ జాన్సన్, అన్షుల్ కాంబోజ్ తలో వికెట్ దక్కించుకొన్నారు. ఛేదనలో చెన్నై 13.4 ఓవర్లలో 140 పరుగులకే కుప్పకూలింది. శివం దూబే (47), మాథ్యూ షార్ట్ (24) మినహా మిగతా బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. సిరాజ్, రషీద్, రబాడ తలో 3 వికెట్లు పడగొట్టారు. సిరాజ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### పెవిలియన్‌కు క్యూ..

భారీ ఛేదనలో సిరాజ్ నిప్పులు చెరగడంతో.. పవర్‌ప్లేలోనే నాలుగు టాపార్డర్ వికెట్లు చేజార్చుకొన్న చెన్నై ఏదశలోనూ మ్యాచ్‌లోకి రాలేక పోయింది. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ శాంసన్ (0)ను డకౌట్ చేసిన సిరాజ్.. మూడో ఓవర్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (16), ఉర్విల్ పటేల్ (0)ను పెవిలియన్ చేర్చాడు. ఆరో ఓవర్‌లో షార్ట్‌ను రబాడ వెనక్కిపంపడంతో.. పవర్‌ప్లేను చెన్నై 58/4తో ముగించింది. కార్తీక్ శర్మ (19)ను గిల్ రనౌట్ చేశాడు. ఈ దశలో బ్రెవిస్ (8)తో కలసి దూబే ఆరో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యంతో జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. 9వ ఓవర్‌లో అర్షద్ బౌలింగ్‌లో 6,4,4 బాదిన దూబే.. ఆ తర్వాతి ఓవర్‌లో రెండు సిక్స్‌లు, ఫోర్‌తో 18 పరుగులు రాబట్టాడు. అయితే, ధాటిగా ఆడుతున్న దూబేను రషీద్ క్యాచవుట్ చేయడంతో.. చెన్నై పరాజయం ఖరారైంది. కాంబోజ్ (19), బ్రెవిసను కూడా రషీద్ వెనక్కిపంపగా.. నూర్ (1), స్పెన్సర్ (0)ను అవుట్ చేసిన రబాడ లాంఛనాన్ని పూర్తి చేశాడు.



### టాప్ లేపారు..

టాపార్డర్ బ్యాటర్లు సుదర్శన్, గిల్, బట్లర్ దుమ్మురేపడంతో.. గుజరాత్ భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టైటాన్స్‌కు ఓపెనర్లు సుదర్శన్, గిల్ శుభారంభాన్ని అందించారు. పసలేని చెన్నై బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న వీరిద్దరూ.. తొలి వికెట్‌కు 125 పరుగుల భాగస్వామ్యంతో పటిష్ట పునాది వేశారు. పవర్‌ప్లేలో గిల్ బౌండ్రీలతో దూకుడు ప్రదర్శించగా.. సాయి చక్కని సహకారం అందించడంతో స్కోరు బోర్డు దూసుకెళ్లింది. ఫోర్‌తో ఖాతా తెరిచిన గిల్.. ఆ తర్వాత మరో రెండు బౌండ్రీలతో జోరు చూపాడు. క్రమంగా సుదర్శన్ కూడా తన కెప్టెన్‌ను అనుసరించాడు. ఇక, ఆరో ఓవర్‌లో సాయి ఫోర్ కొట్టగా.. గిల్ తొలి సిక్స్ బాదడంతో గుజరాత్ 62/0తో నిలిచింది. మధ్య ఓవర్లలో కూడా వీరిద్దరూ ఇదే జోరును కొనసాగించడంతో.. చెన్నై బౌలర్లకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. ఏడో ఓవర్‌లో నూర్ బౌలింగ్‌లో మరో రెండు సిక్స్‌లు కొట్టిన శుభ్‌మన్ 23 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. అనంతరం 6,4,4తో చెలరేగిన సాయి.. టీమ్ స్కోరును సెంచరీ మార్క్ దాటించాడు. ఈ క్రమంలో 12వ ఓవర్‌లో సింగిల్‌తో సుదర్శన్ కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే, ఆ తర్వాతి ఓవర్‌లో గిల్‌ను క్యాచవుట్ చేసిన స్పెన్సర్.. ఎట్టకేలకు జట్టుకు బ్రేక్ అందించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన బట్లర్, సుదర్శన్‌తో కలిసి ధాటిగా ఆడుతూ రెండో వికెట్‌కు 82 పరుగులు జోడించడంతో.. స్కోరు వేగం ఎక్కడా తగ్గలేదు. ఎదుర్కొన్న తొలి బంతినే బౌండ్రీకి తరలించిన బట్లర్.. 14వ ఓవర్‌లో నూర్ బౌలింగ్ మరో రెండు సిక్స్‌లతో 22 పరుగులు రాబట్టాడు. కానీ, 19వ ఓవర్‌లో కాంబోజ్ బౌలింగ్‌లో సిక్స్ బాదిన సుదర్శన్.. ఆ తర్వాతి బంతికి పెవిలియన్ చేరాడు. రాహుల్ తెవాటియా (0)ను రుతురాజ్ రనౌట్ చేసినా.. బట్లర్ రెండు వరుస బౌండ్రీలతో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. ఆఖరి ఓవర్‌లో బట్లర్, సుందర్ (7) 4,6 బాదడంతో.. గుజరాత్ స్కోరు 230కి చేరువైంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341